నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం | నవంబర్ 6, 2024 | www.navatelangana.com

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సీఐ



నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వ హించనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను నె క్కొండ సిఐ చంద్రమో హన్ మంగళవారం పరిశీలించా రు. మండలంలోని కొనాపు రం, ఉప్పర పల్లి, చెన్నారావు పేట కొనుగోలు కేంద్రాలను చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డితో కలిసి సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కొను గోలు కేంద్రాల నిర్వాహకులకు ఆయన సూచించారు.రైతులు కొనుగోలు కేం ద్రాల నిర్వాహకులకు సహకరించాలన్నారు.

సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి : డీఐఈఓ



నవతెలంగాణ-వరంగల్

ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థుల హాజరు, ప్రయోగ తరగతులపై దృష్టిసారిస్తూ సకాలంలో సిలబస్ పూర్తి చేయ డానికి కృషి చేయాలని డీఐఈవో డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం వరంగల్ పట్టణంలోని కళాశాలలను సందర్శించి రికా ర్డులను పరిశీలించారు. జూనియర్ కళాశా లలను సందర్శించి బోధ నా రీతుల గురించి పలు సూచన లిచ్చారు. విద్యార్థులనుద్దేశించి మా ట్లాడుతూ మంచి లక్ష్యాలతో విద్యార్థులు అధ్యాప కుల సేవల ను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు మానసికసమస్యలున్నప్పు డు టెలీమానస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాళ్ల ను ఆదేశించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు బోధనా రీతులను మెరుగు పర్చుకోవాలని, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు గాను సిద్దపరచాలని, కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాలలు,మౌళిక సదుపా యాలు పెంచడానికి కృషి చేయాలన్నారు. తనిఖీ లో భాగంగా కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, కొలంబో పాల్గొన్నారు.

తెరుచుకోని కేంద్రాలు.. ప్రారంభంకాని ధాన్యం కొనుగోళ్లు

- ఐదు కేంద్రాల్లోనే మొదలైన కొనుగోళ్లు
- గన్నీ సంచుల కొరత, మౌళిక వసతుల లేమి...



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్ల నేటికీ ప్రారంభం కాలేదు. సివిల్ సప్లయిస్ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో నేటికీ త గిన వసతులు కల్పించలేకపోయారు. గన్నీస్ సంచు లతో పాటు, మాయిశ్చర్ మీటర్లు, టార్పలిన్లు, ప్యాడీ క్లీనర్లను ఏర్పాటు చేయలేదు. కొనుగోలు కేంద్రాలు తెరిచినట్లు చెబుతున్నా ధాన్యం కొనుగోళ్లు మాత్రం జ రగడం లేదు. 'నవతెలంగాణ' హన్మకొండ జిల్లా హస న్‌పర్తి మండలం నాగారం గ్రామాన్ని సందర్శించిం ది. నాగారంలో రైతులు పెద్ద సంఖ్యలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ఆవరణలో ఎండబెడుతున్నా కొనుగోలు కేంద్రం మా త్రం నేటికీ ప్రారంభం కాకపోవడం గమ నార్హం. వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి మండలంలో ఒక్క కొనుగోలు కేంద్రాన్ని కూడా అధికారులు ప్రారంభించలేదు. హన్మకొండ జి ల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 1 లక్షా 50 వేల మె ట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యం గా నిర్ణయించారు. ఈసీజన్‌లో జిల్లాలో 154 కొను గోలు కేంద్రాలను ప్రారంభించడానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇందులో ఐకెపికి 48, ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘాలు 106 కొనుగో లు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒకవైపు వరికోతలు పెద్దఎత్తున జరుగుతుండగా ధా న్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో అధి కారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు.

101 కేంద్రాలు ప్రారంభం..?

జిల్లాలో 101 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నట్లు చెబుతున్నా ఆచరణలో అది వాస్తవం కాదని స్పష్టమవుతుంది.జిల్లాకేంద్రానికి కూతవేటు దూరంలో వున్న హసన్‌పర్తి మండలం నాగారంలో ఇ ప్పటికీ కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదు. మండ లంలో నాగారం గ్రామమే పెద్దగ్రామంకాగా, ఇప్పట ికీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కాలేదు. ఇప్పటికే ప్ర తిపాదిత కొనుగోలు కేంద్రం స్థలంలో పెద్ద ఎత్తున రై తులు ధాన్యాన్ని ఎండబోసిన కుప్పలు కనిపించాయి. సివిల్ సప్లయిస్ అధికారులు చెబుతున్న లెక్కలకు క్షేత్రస్థాయి లెక్కలకు పొంతన కుదరడం లేదు.

ఐదు కేంద్రాల్లోనే కొనుగోళ్లు..

హన్మకొండ జిల్లాలో 154 కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించాలని ప్రతిపాదించగా, 101 కేంద్రాల ను ప్రారంభించినట్లు సివిల్ సప్లయిస్ అధికారులు చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన కేంద్రాలు మాత్రం కేవలం 5 కేంద్రాలే కావడం గమనార్హం. ఇం దులో ఒకటి ఐకెపి, మరో 4 పిఎసిఎస్‌లున్నాయి. జి ల్లాలో 48 ఐకెపి కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యం గా పెట్టుకోగా ఇప్పటి వరకు 13 కేంద్రాలను ప్రారం భించారు. ఇందులో ఒకేఒక కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. మరో 12 కేంద్రాల్లో నేటికీ కొనుగోళ్ల ప్రారంభం కాలేదు. పిఎసిఎస్‌లకు సంబంధించి 106 కేంద్రాలను ప్రా రంభించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 88 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు చెబుతున్నా రు. ఇందులో వాస్తవం లేదన్న ఆరోపణలున్నాయి. ఇదిలావుంటే అధికారులు చెబుతున్న 88 కొనుగోలు కేంద్రాల్లోనూ కేవలం4 కొనుగోలు కేంద్రాల్లోనే ధా న్యం కొనుగోలు చేస్తుండడం గమనార్హం.

మౌళిక వసతుల లేమి..

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌళిక వసతులు కరువయ్యాయి. హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలో పెగ డపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రా న్ని ఏర్పాటు చేయాల్సి వుంది. 'నవతెలంగాణ' సంద ర్శించిన సందర్భంలో ప్రతిపాదిత కొనుగోలు కేంద్రం స్థలంలో కనీసం టెంటు కూడా వేయించక పోవడం గమనార్హం. అక్కడ ఇద్దరు ఐకెపి మహిళలు గన్నీస్ సంచులు వస్తాయన్న సమాచారం మేరకు చేరుకు న్నారు. గన్నీస్ సంచులు సైతం చేరలేదు.

సివిల్ సప్లయిస్ అధికారులు గన్నీస్ సంచుల ను కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేయాల్సి వున్నా, ఇందులో తీవ్ర జాప్యం జరుగుతుంది. మార్కెటింగ్ శాఖ కొనుగోలు కేంద్రాలకు మాయిశ్చర్ మీటర్లు, వెయింగ్ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు పంపిణీ చేయాల్సి వుండగా, చేయలేకపోయారు. ఆయా జిల్లా సివిల్ సప్లయిస్ అధికారులు పెట్టిన ఇండెంట్ ప్రకా రం పంపిణీ చేస్తున్నట్లు వరంగల్ మార్కెటింగ్ జెడి ఎం ఉప్పుల శ్రీనివాస్ 'నవతెలంగాణ'కు తెలిపారు. ఆచరణలో మాత్రం అవసరమైన వసతులు కొనుగో లు కేంద్రాల్లో కనిపించడం లేదు.



2050 విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్

- త్వరితగతిన ఎయిర్‌పోర్ట్ పనులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

చారిత్రాత్మక నగరమైన వరంగల్ నగర అభివృద్ధికనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్ తుది దశకు చే రుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మం త్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైద్రాబాద్‌లో ఎంసిహెచ్‌ఆర్‌డిలో వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. జిల్లాకు చెందిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహా దారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి సమీక్షించారు. ఈ స మావేశంలో నూతన మాస్టర్ ప్లాన్, వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, భద్రకాళి దేవాలయ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మెగా టెక్స్‌టైల్స్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై ప్రధా నంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మా ట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పర చాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి వున్నారన్నారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో వున్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను మన ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డుకు అవసరమైన భూ సేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

41 కిలోమీటర్ల పరిధి వున్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశ ల్లో చేపట్టాలని, మొదటి దశలో 20 కిలోమీటర్లు, రెండో దశలో 11 కిలోమీ టర్లు, మూడో దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించా రు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదని, వరంగల్ జిల్లాలో ఎయిర్‌పోర్ట్ రాబోతుందన్నారు. వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పను లను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని ఆదేశాలిచ్చారు. 382 ఎకరాల పరిధిలో వున్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుకుపోయిన పూడ ికను తీయాలని ఇందుకు సంబంధించిన పనులను రేపటి నుండే మొదటి పె ట్టాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చెరువును ఖాళీ చేయాలని అధికారు లకు సూచించారు.మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్ప ని సరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కంపెనీలలో తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, ఎంపి కడియం కావ్య ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కెఆర్.నాగరాజు, నాయినిరాజేందర్‌రెడ్డి సిఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్‌రె డ్డి, ఎంఎయుడి ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిశోర్, ఆర్‌అండ్‌బి శాఖ కార్యదర్శి హరిచందన, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి

ఇల్లంద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కె ట్లో రైతు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సాయం త్రం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఈ సంద ర్భంగా ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న మహిళ లకు తగు సూచనలు అందించారు తేమశాతం (17 శాతంకన్నా తక్కువ)తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించా లన్నారు. ఇల్లంద ఐకెపి ధాన్యం కొనుగోలులో కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు



కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులకు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయ వలసిన తాగునీరు, టాయి లెట్లు ఇతర సదుపాయా లపై రైతుల నుండి ధాన్యం కొనుగోలు ధాన్యం డబ్బు ల చెల్లింపులు మొదలైన వాటి గురించి అడిగి తెలుసుకు న్నారు. దొడ్డు రకం, సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి జిల్లా అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ పీడీ కౌసల్యాదేవి, డి సి ఎస్ఓ కిష్టయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యా రాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మండల, అధికారులు, స్థానిక ఐకెపి మహిళలు, రైతులు పలువురు పాల్గొన్నారు.

నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నవతెలంగాణ-వరంగల్

నేటి నుండి జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా ప్రజలందరూ పాల్గొని సరియైన సమాచా రం అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడోక ప్రకటనలో కోరారు.జిల్లాలోని మొత్తం సుమారు 2 లక్షల 63 వేల కుటుంబాలు (జిడబ్ల్యూఎంసీ, వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపల్ అర్బన్ పరిధిలో 1,17,256 కుటుంబాలు, రూరల్ పరిధి 11 మండలాల్లోని 1,45,882 కుటుంబాలు)లకు గాను (150) కుటుంబాలను ఒక గణన బ్లాకు చొప్పున మొత్తం 1841 గణన బ్లాకులుగా విభజించి, 2025 గణకు లను మరియు సుమారు (10) గణకులకు ఒక పర్యవేక్షకుడు చొప్పున మొత్తం 204 పర్యవేక్ష కులను నియమించి వారికి గత మూడు రోజులు గా శిక్షణా తరగతులు నిర్వహించి సన్నద్ధం చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొ న్నారు. ఈ సర్వే మొత్తం రెండు దశలలో నిర్వహించామనీ, మొదటి దశ ఈ నెల 6 నుండి 8వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేసి కుటుంబ జాబితా షెడ్యులు ద్వారా మొత్తం కుటుంబాల జాబితాను రూపొం దిస్తున్నామని, రెండవ దశ ఈనెల 9 నుం డి (15) రోజుల పాటు సర్వే చేసి ప్రతి కు టుంబం సమగ్ర సమాచా రాన్ని సమగ్ర సర్వేషెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. ఈ సర్వే గురించి విస్తత ప్రచారం చేయడం జరిగిం దని, ప్రజాప్రతినిధులు కూడా ఈ సర్వే నందు భాగస్వాములు అవుతారన్నారు.

ఈ సర్వేలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యులై ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-వరంగల్

ఆశా కార్యకర్తల నుండి వైద్యాధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. మంగళవా రం రంగసాయిపేట, సంగెం పీహెచ్‌సీల్లో పర్యటిం చి ఆశా డే కార్యక్రమమును రివ్యూ నిర్వహించారు. అనంతరం డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ జి ల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని సూచించినారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మాన్ని పాటించి అంకిత భావంతో పనిచేయాలన్నారు. సాధారణంగా ప్రజ లు మనసేవలపై ఆధారపడి ఉంటారని వారిని నిర్ల క్ష్యం చేయకుండా సేవలందిస్తూ ,ఆరోగ్య కార్యక్ర మాలపై అవగాహన కల్పిస్తూ, వారిని ఆరోగ్య పరం గా, ఆర్థికపరంగా, మానసికపరంగా ఎలాంటి సమ స్య లేకుండా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్‌ఓ డాక్టర్ మోహన్‌సింగ్ మాట్లా డుతూ సంక్రమిత వ్యాధులు, అసంక్ర మితవ్యాధులు, మాతాశిశు సంరక్షణ సేవలందించి నప్పు డే ప్రజలు ఆరో గ్యంగా ఉండే అవకాశం ఎక్కువగా ఉం టుందని తెలిపారు. మనమంతా సేవ లందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంబంధిత ప్రా థమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు రమ్య, వంశీకృష్ణ, డిప్యూటీ డెమోఅనిల్‌కుమార్, డీపీహెచ్‌ఎన్ ఓ జ్ఞాన సుందరి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలి

- వర్ధన్నపేట ఫైర్ అధికారి జయపాల్ రెడ్డి



నవతెలంగాణ-వర్ధన్నపేట

అగ్నిప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్ర త్తగా ఉండాలని వర్ధన్న పేట ఫైర్‌స్టేషన్ అధికారి జయపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం వర్ధన్నపే ట, ప్రభుత్వ జూని యర్ కళాశాలలో అగ్నిప్రమా దాల నివారణ పట్ల ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మా ట్లాడుతూ అగ్ని, గ్యాస్, విద్యుత్, జలప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండా లని, ప్రమాదాలు జరిగి నచో, తీసుకోవాలిసిన ముందు జాగ్రత్తలు డెమో ద్వారా వివరించారు. ఆస్థి, ప్రాణనష్టం కలుగకుండా చూసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపక బందము రాజేంద్రప్రసాద్, సంధ్యారా ణి, తిరుపతి, డాక్టర్ వేణుమాధవి, శోభారాణి, రాజ్‌కుమార్, సువర్ణవే ణి, స్వరూప, హరిబాబు, రాధిక అధ్యాపకేతర బందము అనిల్ కుమార్, వనమాల, రమ, ఇద్దమ్మ, ఉమారాణి విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

పదవ తరగతి మూల్యాంకనం వేతనం చెల్లించాలి

జిల్లా విద్యాశాఖ అధికారికి యూటీఎఫ్ వినతిపత్రం



నవతెలంగాణ-సుబేదారి

గత మార్చిలో 2024 లో ని ర్వహించిన పదవ తరగతి పరీక్ష జవాబు పత్రాల మూల్యాం కన విధులలో పాల్గొన్న ఉపాధ్యాయు లకు మూల్యాంకనం వేతనాన్ని వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా బాధ్యులు హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి వా సంతికి వినతిపత్రంఅందజేశారు. మూల్యాంకనం బడ్జెట్ నిధులు త్వరితగతి న విడుదలయ్యేలా చూడాలని, 2024 మే నెలలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మం జూరుచేయాలని తగుఆదేశాలు ఇవ్వాలని, పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత తీరేలా వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెంరాజు, జిల్లా కో శాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి కే.మోజెస్ పాల్గొన్నారు.

ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు షెడ్యూలు జారీ

- నవంబర్ 25 తేదీ లోగా చెల్లించాలి

నవతెలంగాణ-వరంగల్

ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సం. చదువు తున్న విద్యార్థులు వార్షిక పరీక్ష ఫీజులు చెల్లిం చాల్సిన తేదీలను, ఫీజుల మొత్తం వివరాలను ఇంటర్ బోర్డు జారీ చేసిందని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. ఇంటర్ బోర్డు జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఎటువంటి అపరాధ రుసుము లేకుండా నవంబర్ 25 వ తేదీలోగా ఫీజులు చెల్లించవచ్చు. రు. 100 అపరాధ రుసుం తో డిసెంబర్ 4 వ తేదీ వరకు, రూ. 500 అపరాధ రుసుం తో డిసెంబర్ 11వ తేదీ వరకు చెల్లించవచ్చున్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థులు రూ.520 ఫీజు, సైన్స్, ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్స్ కు గాను 230 అదనంగా చెల్లించాలని సూచించారు.

నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ : వరంగల్ పరిధి చార్‌బౌలీ వాటర్ ట్యాంక్ యందు 450 ఎంఎండయా వాల్వుదెబ్బతినడం వల్ల మరమత్తు పనులు కొనసాగుతున్నం దున నేడు వాటర్ ట్యాంక్ పరిధిలోని ప్రాంతాలైన గిర్మాజి పేట మండి బజా ర్ నిజాంపుర, రాధికా టాకీస్ గల్లీ, లక్ష్మీపురం, పాత కొత్త చార్ బౌలి ప్రాం తాల్లో నీటి సరఫరా ఉండదని కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గమనిం చి సహకరించా లని బల్దియా ఈఈ శ్రీ రామోజు శ్రీనివాస్ తెలిపారు.

నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

నేటి నుండి జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. సర్వేలో జిల్లాలో సుమారు 3లక్షల కుటుంబాలకుగాను 150 కుటుం బాలను ఒక గణన బ్లాకు చొప్పున మొత్తం 1916 గణన బ్లాకులుగా విభజించి, 1916 గణకులను, సుమారు 10 గణకులకు ఒక పర్యవేక్షకుడు చొప్పున మొత్తం 218 పర్యవేక్షకులను నియమించి వారికి గత మూడురోజులుగా శిక్షణా తరగతులు నిర్వహించి సన్నద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ సర్వే మొత్తం (2) దశలలో నిర్వహించడం జరుగుతుందని, మొదటి దశ ఈనెల 6 నుండి 8 వరకు ఇంటింటి సర్వే చేసి కుటుంబ జాబితా షెడ్యులు ద్వారా మొత్తం కుటుంబాల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. రెండవ దశ ఈ నెల 9 నుండి 15రోజుల పాటు సర్వేచేసి ప్రతికుటుంబం సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారు.

ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు కూడా ఈ సర్వేలో భాగస్వాములవుతారన్నారు. ప్రజలందరూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని సరియైన సమాచారం అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు.

కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నడికూడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు నడికూడ మండల ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం పార్టీ గ్రామ అధ్యక్షుడు తాళ్ల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి కుటుంబం పూర్తి వివరాలను సర్వే చేయడానికి అధికారులు వస్తున్నారని వారందరికీ మండల ప్రజలు సహకరించి మీ కుటుంబ సభ్యుల వివరాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, జీల శ్రీనివాస్, తాళ్లపెల్లి యుగేందర్, రావుల సురేష్, దుప్పటి సదానందం, జీల కుమార్, నీలాటి రజిత, అప్పం రేణుక, దుప్పటి అనిల్, అల్లూరు బాబు, నీరాటి రాములు, అట్టెం బాబు, బుర్ర నరేష్, జంగిలి శ్రీకాంత్, జంగిల్ పరుశురాం, దుప్పటి మల్లేష్, అల్లూరి బాబు, కాకి బద్రి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల7న ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఈ నెల 7న ఉపాధి కార్యాలయంలో నిర్వహించే ప్లేస్ మెంట్ జాబ్ మేళాను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య పేర్కొన్నారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు మాళవిక డెవలపర్స్ హైదరాబాద్ ప్రైవేట్ కంపనీ, 50 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జాబ్ లకు ప్లేస్ మెంట్ జాబ్ మేళా నిర్వహించబడుతుందన్నారు. జాబ్ లొకేషన్ హైదరాబాద్, 18 నుంచి 35 ఏళ్లలోపు, ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ కలిగిన యువతి యువకులు అర్హులని,వేతనం రూ.12,000లు, టిఏ, డిఏ ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి గల వారు ఆధార్, రెండు పాస్ ఫొటోలు, బయోడేటాతో పాటు, విద్యార్హత జిరాక్స్ కాపీలతో ఈనెల 7న ఉదయం 11 గంటలకు వరంగల్ ములుగు రోడ్ ప్రభుత్వ ఐటీఐ, ఉపాధి కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు హాజరు కావాలని, వివరాలకు 7893394393లో సంప్రదించాలని మల్లయ్య కోరారు.

రీచ్ చిల్డ్రన్ హోంకు కెనరాబ్యాంక్ వితరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నిరాదరణకు గురయి రీచ్ చిల్డ్రన్ హోం సంరక్షణలో వున్న చిన్నారులకు తోడ్పాటు నందించేందుకు ముందుకు వచ్చి వారికి ఆసరాగా నిలిచేందుకు రూ. 50 వేలకుపైన విలువగల వాటర్‌ప్యూరిఫైర్, గ్రీజర్‌ను, నోట్ బుక్స్, పెన్నులు, విద్యార్థినిలకు అవసరమైన ఇతర ఉపకరణాలు, పండ్లను కెనరాబ్యాంకు హనుకొండ రీజినల్ కార్యాలయం వారి సౌజన్యంతో సమకూర్చిన పరికరాలను చీఫ్ జనరల్ మేనేజర్ బి.చంద్రశేఖర్, అసిస్టెంట్‌జనరల్ మేనేజర్స్ రీజినల్ ఆఫీస్ హనుమకొండ శాంతికుమార్ నక్కా, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రీజినల్ ఆఫీసు వరంగల్ కె.మధవి, డి.ఎం. సంజీవ్ కుమార్, డిజి.ఎస్ రవి కెలత్, బిఎం.యువజ్యోతి, ఇంద్రజ, ఆఫీసర్ శ్రీనివాస్‌లతో కలిసి చిల్డ్రన్‌హోం నిర్వాహకులు నల్లా జాన్‌సన్ ప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీబీసీ సంఘం సెక్రటరీటి క్రిష్టఫర్ రూబెన్, ఎన్.ఆర్థర్ స్టీవన్‌సన్, మేనేజర్ జె.నివేదిత తదతరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మండల ఇంచార్జీగా భూపతి రాజు

నవతెలంగాణ-వేలేరు



బీఆర్ఎస్ వేలేరు మండల ఇంచార్జీగా వేలేరుకు చెందిన ఇట్టబోయిన భూపతి రాజును నియమితులయ్యారు. ఈ సందర్భంగా భూపతి రాజు మాట్లాడుతూ మా జీ ఎమ్మెల్యే స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ తాటికొండ రాజయ్య నియోజకవర్గంలో బీఆర్ఎస్ మండల కమిటీలను రద్దు చేశారని నూతన కమిటీలు ఏర్పాటు చేసే వరకు పార్టీ కార్యక్రమాలను నడిపించుట కొరకు నియోజకవర్గ కన్వీనర్లు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, అధికార ప్రతినిధుల పర్యవేక్షణలో, మండల ఇంచార్జీలు, మండల కో-ఆర్డినేటర్ల ఆధ్వర్యంలో మండల కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఇందులో భాగంగా కోసం తనను నూతనంగా మండల ఇంచార్జీగా నియమించడం జరిగిందన్నారు. తనను ఎంతో నమ్మకంతో నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

బాల్య మిత్రునికి పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-ఆత్మకూరు



బాల్య మిత్రునికి పూర్వ విద్యార్థులు చేయుతనందించి ఆర్థికంగా నిలదొక్కుకునే లా చేశారు. వివరాల్లోకెళ్తే ఆత్మకూరు మండలంలోని జెడ్ పి హెచ్‌ఎస్ పాఠశాలలో 1980 లో పదవ తరగతి పూర్తి చేసిన మండల కేంద్రాన్ని చెందిన ఎండి.నజీర్ టైలరింగ్ వృత్తి చేస్తూ 30 ఏళ్లుగా జీవనం సాగిస్తున్నారు. అయితే కొత్త కుట్టు మిషన్ కొనుక్కునే స్థితిలో లేదని గమనించిన అతనితో చదువుకున్న మిత్రులు కోమండ్ల మల్లారెడ్డి, ఆర్ సురేందర్ రెడ్డి, డి.ఈశ్వర్, ఎస్.లింగారెడ్డి, ఎస్.రవీందర్, ఎల్ఐసి రమేష్, ఆర్.జైపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, వీరారెడ్డి, ఎం.రాజేందర్, ఆర్ పో రెడ్డి, దేవేంద్ర చారి, బీరం రమాదేవి, జంగ సంధ్యారాణి, భారతి, శంకర్ తదితర మిత్రులందరు తోటి మిత్రుడు ఎండి నజీర్ కు మిత్రులు అందరూ కలిసి రూ.27 వేల విలువగల నూతన కుట్టు మిషన్ బహుకరించారు.

చెకుముకి సంబరాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ధర్మసాగర్



చెకుముకి సంబరాలను విజయవంతం చేయాలని చెకుముకి సంబరాల మండల ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజానీకం లో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దక్పథాన్ని ప్రజలు అలవర్చుకునేందుకు జనవిజ్ఞా వేదిక సంస్థ కషి చేస్తుందన్నారు.జనవిజ్ఞాన వేదిక సంస్థ, ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హై స్కూల్ విద్యార్థులలో పాఠశాల నవంబర్ 7న ఈ కార్యక్రమాలు చేపట్టడం విద్యార్థుల దశనుండే ప్రశ్నించే తత్వాన్ని ,విద్య పట్ల ఆసక్తిని కలిగించేందుకు, పరిశీలనా శక్తిని పెంచడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని, సజనాత్మకతను అలవర్చేందుకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఇప్పటికే ప్రశ్న పత్రాలు పంపడం జరిగిందన్నారు.

ఏ పాఠశాల కైనా ప్రశ్న పత్రాలు కావలసి ఉంటే 9989732423 ఫోన్ ద్వారా సంప్రదించి ప్రశ్న పత్రాలను పొందవచ్చునని పేర్కొన్నారు.

మంచి అకాడమిక్ వాతావరణం సృష్టిద్దాం : కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మంచి అకాడమిక్ వాతావరణం సృష్టిద్దాం అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో హిస్టరీ టూరిజం మనేజ్మేంట్ విభాగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'కాకతీయ జోర్నాల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్' 18వ వాల్యూం, 1వ ఇష్యును విడుదల చేసి విభాగం నిర్వహిస్తున్న జోర్నాల్‌ను అభినందించారు.యూజీసీ కేర్ లిస్టెడ్ జర్నల్‌లో ఉండటం వలన అధ్యాపకులకు, పరిశోధకులకు, విద్యార్థులకు చాలాఉపయుక్తంగా ఉంటుందన్నారు. మరిన్ని అకాడమిక్ ఆక్టివిటీస్ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డితో పాటు సోషల్ సైన్సు విభాగాల డీన్ ఆచార్య టి.మనోహర్, విభాగాధిపతి డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే.విజయ బాబు, డాక్టర్ ఎం.బ్రహ్మయ్య, డాక్టర్ కేవిఎస్.నరేందర్, డాక్టర్ ఎం.కే. సుమంత్, డాక్టర్.కే. నాగేశ్వర్ రావు, డాక్టర్ ఎ.కుమారస్వామి, డాక్టర్ బి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో న్యాయం జరిగేలా కృషిచేస్తా

- జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

జిల్లా పరిధిలో నమోదైన ఎస్సీ,ఎస్టీ కేసుల్లో చట్ట ప్రకారం న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు వివరాలు, వాటి పురోగతి, తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై కమిటీ సభ్యులు, పోలీస్, రెవెన్యూ అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. మానిటరింగ్ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేస్తామన్నారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహిస్తా మన్నారు. కమిటీ సమావేశంలో చర్చించిన అన్ని అంశాలను, సమస్యలు జిల్లా కలెక్టర్ దష్టి కి తీసుకెళ్తామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, హరి జవహర్ లాల్ నాయక్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవిప్రసాద్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్, ఓయాసిస్ సంస్థ ప్రతినిధి ప్రకాష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఏసీపీలు కిషోర్ కుమార్, తిరుమల్, దేవేందర్ రెడ్డి, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి శ్రీలత,ఎస్ సి కార్పోరేషన్ ఈ డి బాల రాజు, తహసీల్దార్లు జ్యోతివరలక్ష్మి దేవి, బావ్ సింగ్, చల్లా ప్రసాద్, సదానందం, జగన్ మోహన్ రెడ్డి, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కొనసాగుతున్న అరాచక పాలన : ఎమ్మెల్సీ సిరికొండ

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధిలో పాలుపంచుకున్న సర్పంచ్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా, వారిపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తుందని, తెలంగాణలో అరాచక పాలన కొనసాగుతుందని ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండలకేంద్రంలో మంగళవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి విలేకరులతో మాట్లాడుతూ గత పాలకుల హయాంలో గ్రామాలు కుంటుబడి పోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్, స్మశానవాటిక, పల్లె ప్రకతి వనం, చెత్త తరలింపులకు ట్రాక్టర్లు, సీసీరోడ్లు, ఇంటింటికి భగీరథ నీరు అందజేయడంతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రభుత్వం సర్పంచ్‌లకు లక్షల్లో బకాయిలు చెల్లించాల్సి ఉండగా మొండి చేయి చూపిస్తుందన్నారు. బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం భరోసా ఇవ్వకుండా భయపెడుతుందని విమర్శించారు. ఊకదంపుడు ఉపన్యాసాలు మానుకొని ప్రజల్లో విశ్వసనీయతను కాపాడుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

శాయంపేట మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకొని ఇంటికి రాగా మంగళవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి సందర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, పరకాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, నాయకులు దుంపల మహేందర్‌రెడ్డి, అడుప ప్రభాకర్,పొడిశెట్టి గణేష్, తరుణ్ గోపి, విజయ్, కరుణాకర్, రాజమహమ్మద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీగింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

నవతెలంగాణ-కమలాపూర్



ప్రతీ గింజను ప్రభుత్వమే కొంటుందని రైతులు అధైర్యపడవద్దు అని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యంను పూర్తిగా ఆరబోసి, మాయిశ్చర్ వచ్చిన తరువాతనే కొనుగోలు చేస్తామని తెలిపారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఆరబోస్తున్నారని అన్నారు. వరికోత సమయంలో అందులో వచ్చే గడ్డి, చెత్తా, చెదారం ఉండడం వలన కొనుగోలు చేయడానికి ఆలస్యం అవుతుందని తెలిపారు. ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం సన్నవడ్లకు ఉండవలసిన కొలతలు ఉన్న వరిధాన్యంకు 2320 రూపాయలతో పాటు మద్దతు ధర అందజేస్తామని అన్నారు.

కొలతలకు సంభందించిన యంత్రాలను వ్యవసాయ అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయ ని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుంది, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంను తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చిన టోల్ ఫ్రీనెంబర్‌ను సంప్రదించవచ్చుని తెలిపారు. లేని యెడల స్థానికంగా అందుబాటులో ఉన్న అధి కారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. గత వారం రోజుల నుండి వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం అయిందని అన్నారు. జిల్లాలో మొత్తం 15 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోపు రైతుల ఖాతాలో డబ్బు జమ అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగపద్మజ, తహశీల్దార్ సురేష్, ఏవో లక్ష్మారెడ్డి, ఏపీఎం నారాయణ, సిసీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కులగణనలో బీసీలు భాగస్వాములు కావాలి : బైరి రవికృష్ణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కులగణనలో బీసీలంతా భాగస్వాములు కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ అన్నారు. మంగళవారం హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రవికృష్ణ మాట్లాడుతూ నవంబర్ 6 నుండి 21 వరకు తెలంగాణ రాష్టం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న సమగ్ర కుల గణనలో బీసీలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీలకు రిజర్వేషన్ల పై ప్రత్యేక కమిషన్ నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి బీసీల పక్షాన ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు. రేపటి నుండి చేపట్టానున్న కుల గణనలో బీసీలంతా ఎలాంటి సందేహాలకు, అపోహలకు తావు లేకుండా స్వచ్ఛందంగా పాల్గొని అధికారులు అడిగే దాదాపు 75 ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు మీ కులం, ఉపకులం వివరాలను కచ్చితంగా తెలియజేయ్యాలని పిలుపునిచ్చారు. అలాగే కులగణన సర్వే ఒక నెలలో పూర్తి అయ్యిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చుఆనందం, బీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరిగౌడ్, బబీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్య దర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ మహిళ నాయకురాలు మాధం పద్మజ దేవి, మాదిశెట్టి అరుంధతి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాసగాని అశోక్ గౌడ్, పంజాల మధు, దాడి రమేష్ యాదవ్, కాశెట్టి రాజేష్, గూడురు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య అవసరాలకు ఆశా కార్యకర్తలే మూలస్తంభం : డీఎంహెచ్‌ఓ

నవతెలంగాణ-ధర్మసాగర్



మండలంలోని ప్రజల ఆరోగ్య అవసరాలకు ఆశా కార్యకర్తలు మూల స్తంభంగా వ్యవహరించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండలంలోని ముప్పారం గ్రామంలోని సబ్‌సెంటర్‌లను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి వారు మాట్లాడారు. మండల ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించి,విష జ్వరాల బారిన పడకుండా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సుచి శుభ్రత పరిశుభ్రత గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇచ్చి, వారికి ఆరోగ్య సలహాలను పాటించే విధంగా చూసే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. దీర్ఘ వ్యాధులతో బాధపడి రోగుల పట్ల సిబ్బంది అలసత్వం వహించక వారికి ఎప్పటికప్పుడు మందుల గురించి,వాటికి సంబంధించిన పరీక్షల గురించి తెలియజేస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపే లాగా చూడాలన్నారు.

అనంతరం మొట్టమొదటి సారిగా మండలానికి విచ్చేసిన ఆయ నకు పుష్పగుచ్చా లతో,శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎస్.గోపీచంద్, స్థానిక ఆయుష్ వైద్యా ధికారి డాక్టర్ ఆర్.జగదీశ్వర్ ప్రసాద్, ఆయుష్ ఆరోగ్య మందిర్ వైద్యులు డాక్టర్ ఆర్.మహేందర్‌రావు, డాక్టర్ అలేఖ్య, భారతి, కవిత, రుచిత, శ్వేత, గీత, ఏఈ రాధా కిషన్, డిఈఎంఓ అశోక్‌రెడ్డి, సిహెచ్ఓ నెహ్రూచందు, సూపర్వైజర్లు రామ్మోహన్‌రావు, ప్రసన్న కుమారి, సులోచన, సీనియర్ అసిస్టెంట్ రాధిక, వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ను ,టీఎన్‌జీఓస్ జిల్లా కార్యవర్గాన్ని కలెక్టరేట్‌లోని టీ ఎన్ జీ ఓస్ భవన్‌లో జిల్లా లోని పంచాయతీ కార్యదర్శులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయిన రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం లో జిల్లా నుంచి అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ రఫీ,జాయింట్ సెక్రటరీ గా బి.వెంకన్న, కార్యవర్గ సభ్యుడుగా అర్షం శ్రీను ఎన్నికైన సందర్భంగా వారిని ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఫోరంలో జిల్లాకు అత్యధిక పదవులు వచ్చేలా కషి చేసిన జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్‌ను పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి సమస్యలు అయిన సరే తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం కొరకు కృషిచేస్తానని పేర్కొన్నారు. అందరికీ అనునిత్యం అందుబాటులో వుంటానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు పోలు రాజు, ఐనవోలు ఎంపిఓ గోపు రఘుపతి రెడ్డి,జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,రాష్ట్ర నేత శ్యామ్ సుందర్, మోయిజ్, లక్ష్మి ప్రసాద్ ,పంచాయతీ కార్యదర్శుల జిల్లా నేతలు అశోక్, నరేష్, రవీందర్, కిషోర్, వేణు మాధవ్, భీమ్ రాజ్, శివ కష్ణ, యాదగిరి, రవి, తిరుపతి లలో పాటుగా జిల్లా టీఎన్జీఓస్ నేతలు రాజేష్ ఖన్నా, రామ్ ప్రసాద్,శ్రీనివాస్,రాజీవ్,పైడి రాజు , ఎర్ర ప్రగడ, శివ, మిస్బా తదితరులు పాల్గొన్నారు.

మాల మహాపాదయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎస్సి వర్గీకరణ కు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం చేపట్టిన మాల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. మంగళవారం మాల మహా పాదయాత్ర పోస్టర్ ను మండల కేంద్రం లో మాల మహానాడు అధ్యక్షులు పప్పుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పప్పుల గంగాధర్ మాట్లాడుతూ, ఈ నెల 8 న ఉదయం 9 గంటలకు బావుపేట్ క్రాస్ నుండి జరిగే మాల మహాపాదయాత్ర ను, మండలం లోని అన్ని గ్రామాల నుండి మాల, మాల ఉప కులాల కు చెందిన వారు ఇంటికి ఇద్దరు అధిక సంఖ్యలో పాల్గొని మహ పాదయాత్ర ను విజవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మర్రి అమరేందర్, నాగం రాజయ్య, బండెల సతీష్, కర్రె రాజేష్, కర్రె తిరుపతి పద్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సర్వేకు మండల ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-దామెర

నేటి నుండి మండలంలో జరిగే సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులకు తావివ్వకుండా చేయాలని మండల అభివద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలో 14 గ్రామపంచాయతీలకు గాను 68 మంది ఎనిమరేటర్లను నియమించడం జరిగినదని వీరికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం పూర్తి అయినదని ఎనిమినేటర్లను వారికి కేటాయించిన ప్రతి ఇంటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి ఫారం పూర్తి చేయాలని అన్నారు. కుటుంబ వివరాలను కుటుంబ యజమాని నుండి సేకరించాలని అన్నారు. సర్వేను పరిశీలించడానికి ఏడుగురిని మండల స్థాయి అధికారులను సూపర్వైజర్లుగా నియమించడం పూర్తయిందన్నారు. సర్వేకు ఎంపీడీవో మండల నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మండలంలోని ప్రజలందరూ సర్వే అధికారులకు సహకరించి సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు.

గోడపత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 7న జరిగే ప్రస్తుత రాజకీయాలు కార్పొరేట్ శక్తుల ప్రమాదం అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టుల కర్తవ్యం జాతీయ సెమినార్ కు సంబంధించిన వాల్పోస్టర్లను మంగళవారం మండలంలోని వసంతాపూర్ గ్రామంలో ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి ఎండి ఉస్మాన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని భాగ్ లింగంపల్లి, సుందరయ్య భవన్లో జరిగే జాతీయ సెమినార్కు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఎండి అశ్రఫ్, మోగిడే రవీందర్, లడే కిషన్, జవ్వాజి నరసయ్య, రాజిరెడ్డి, సర్దార్, భుజంగరావు, సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా నాగులచవితి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని 24 గ్రామాలలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఆలయాల లోని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలోని శ్రీ శివ నాగాంజనేయ స్వామి ఆలయంలో పుట్టను తీరొక్క పూలతో అలంకరించారు. శాయంపేటలోని శివ మార్కండేయ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో, శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ ఆవరణలో గలనాగేంద్రస్వామి మందిరంలో మహిళలు పుట్టలో పాలు పోసి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ అర్చకులు మార్త రాజ్ కుమార్, ఆరుట్ల కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి, మహిళలు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులకు దళిత హోదా ఇవ్వాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ సీబీసీచర్చి లో దళిత క్రైస్తవులకు దళిత హెూదా అనే అంశంపై తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సమాఖ్య ఆధ్వర్యంలో క్రైస్తవ మత పెద్దలు లీడర్స్ అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమం వరంగల్ మేత్రాణులు డాక్టర్ ఉడుమల బాల పీటదిపతి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సమాఖ్య జనరల్ సెక్రటరీ అశోక్ కుమార్ తో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోసెస్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోసెస్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు,ఇతర దళితులతోపాటు సమానమైన హక్కులను వర్తింప చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో బిషప్ కళ్యాణపు డేనియల్, బిషప్ జాన్‌మార్కం డేయ, పాస్టర్ దామెర ఐజక్,ఇమ్మాన్యుయేట్, ఫాదర్ మాచర్లనవీన్, పాస్టర్ లు, సంఘ కాపారులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పోలీసులకు ఉత్తమ ప్రతిభా ప్రశంసాపత్రం



నవతెలంగాణ-భూపాలపల్లి

దొంగిలించబడిన, పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల రికవరీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా మంగళవారం ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లా పరిధిలో ఏప్రిల్-2023 నుండి అక్టోబర్-2024 వరకు జిల్లా వ్యాప్తంగా 484 సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకొని సెల్‌ఫోన్ యజమానులకు అందజేశారు. సెల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర డిజిపి జితేందర్, ఎస్పీ కిరణ్ ఖరే జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రశంసా పత్రాన్ని డిజిపి భూపాలపల్లి జిల్లా సి ఈ ఐ ఆర్ పోర్టల్ నోడల్ ఆఫీసర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ... సెల్‌ఫోన్ బాధితుల కోసం సీఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్నా, ఎవరైనా దొంగిలించినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.



ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి టి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ -ములుగు

సరైన తేమ శాతం(17శాతం కన్నా తక్కువ)తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ములుగు జిల్లాలోని చాల్వాయి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో తాగు నీరు, టాయిలెట్లు, ఇతర సదుపాయాలపై, ధాన్యం కొనుగోలు ధాన్యం డబ్బుల చెల్లింపులు, తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం, సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని గన్ని బ్యాగులలో తూకం వేసే కుప్పలన్నింటిని ఆరబెట్టి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. గన్ని బస్తాలు పంపించడం, ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయడం, సన్న దాన్యానికి బోనస్ చెల్లింపులు మొదలగు చర్యల గురించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాకు వచ్చిన వినయ్ కృష్ణారెడ్డిని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. వారి తో సమావేశమై ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధాన్యం అన్‌లోడ్ సమస్యలు, హమాలీలు, లారీల సమస్యలపై కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) మహేందర్ జీ, డీసీఎస్ఓ షా ఫైజుల్ హుస్సేనీ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాం పతి, డీసీఓ సర్దార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. నకిలీ చేపపిల్లల పంపిణీ

మూడు నెలలు ఆలస్యంగా సీడ్ పంపిణీ
ప్రభుత్వం చెప్పింది 50శాతం దానికంటే తక్కువ సీడ్‌తో ముందుకు
చేపల ఎదుగుదల ఉండదని మత్స్యకారుల వాదన
పంపిణీ చేయాల్సినవి 3 రకాలు, కాంట్రాక్టర్ తీసుకొచ్చినవి ఒకే రకం
వద్దని వెనక్కి పంపి మత్స్యకారుల నిరసన

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల పరిధిలోని 67 చెరువులు కుంటలకు మూడు రకాల చేప పిల్లల సీడ్‌ను పంపిణీ చేయాల్సి ఉంది. కాగా ఒకే రకం సంబంధిత కాంట్రాక్టర్ తీసుకురావడంతో మంగళవారం మండల పరిధి మత్స్యకారులు నిరసన తెలిపి మూడు వాహనాలను తిరిగి వెనక్కి పంపించారు. మండలంలో 25 లక్షల పిల్లలు 35-40ఎంఎం, 30 లక్షలు 80-100ఎంఎం చేప పిల్లలు రావాల్సి ఉండగా అంతకంటే తక్కువ సైజు పిల్లల్ని తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత చేప పిల్లల పంపిణీలో ప్రభుత్వం చెప్పినవిధంగా కాకుండా కోత విధించడం సరికాదని కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. చెరువుల్లో కుంటల్లో వేయడానికి ప్రభుత్వం చెప్పిన దానికంటే తక్కువ చేసి ఇవ్వడం సరికాదన్నారు. టార్గెట్‌లో సగం చేపలు పెంచి వారికి ఉపాధి కల్పించాలని అధికారులు సీడ్ సప్లై చేయగా ఇప్పుడు సీడ్ వేసి ప్రయోజనం లేదని మత్స్యకార సంఘం



నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చాడ కృష్ణస్వామి, ముదిరాజ్ మహాసభ యూత్ జిల్లా ఉపాధ్యక్షులు జోడు ప్రదీప్‌ముదిరాజ్, మండల అధ్యక్షులు బోయిని సాంబయ్యముదిరాజ్, మత్స్యశాఖ చైర్మన్లు నీరటి రాజమల్లు, ఆకుల రాజయ్య, కట్ల మల్లయ్య డైరెక్టర్లు మునగాల రమేష్,పల్లె వేణికృష్ణంరాజు, కొంతం సంజీవ, కీసరి రవి, అల్లం స్వామి, పల్లెవేణి రవీందర్, మల్లవేని సారంగం తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ జిల్లా అధికారి అవినాష్ మాట్లాడుతూ.. సీడ్ పంపిణీలో కొంత జాప్యం జరిగిన విషయం నిజమేనని అన్నారు. దీనికి కారణాలు మత్స్య సంఘాలకు తెలుసని చెప్పారు. నవంబర్ 15 లోగా చేప పిల్లల పంపిణీ ముగిస్తామని, చేపలు పెరగవని అపోహాలకు పోవద్దన్నారు. రోజుకు ఒక ఎంఎం చొప్పున పిల్లలు పెరిగి ఎనిమిది నెలల్లో కిలో బరువుకు చేరుకుంటాయన్నారు. ట్రాన్సపరెంట్ నీటిలో మాత్రమే ఫిష్ సీడ్ పెరగదని, జిల్లాల్లో బ్లాక్ సాయిల్ పొటెన్షియల్ జలాశాయాలే ఉన్నాయని తెలిపారు. చేపపిల్లలు తప్పకుండా పెరుగుతాయి అనుమానాలు పెట్టుకోవద్దు అని సూచించారు.



గ్రంథాలయాల సమస్యల పరిష్కారానికి కృషి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్

నవతెలంగాణ- ములుగు

గ్రంథాలయాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ తెలిపారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మండలాల వారీగా వారితో గ్రంథాలయానికి కావలసిన సదుపాయాలు, పుస్తకాలు కావలసిన అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి గ్రంథాలయంలో ప్రతి రోజూ ఎంతమంది వస్తున్నారు, రెగ్యులర్‌గా వచ్చేవాళ్ళ ఎంతమంది వారికి కావాల్సిన పుస్తకాల వివరాలు తెలుసుకున్నారు. గ్రంథాలయ నిర్వాహకులు వారికి ఉన్న సమస్యలు, వారి జీతాల పెంపు విషయంపై వివరిం చారు. గ్రంథాలయాల్లో చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులకూ గాని నిరుద్యోగులకు గాని ఎటువంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు ఎర్పాటు చేయాలన్నారు. ఇందుకు ఏమైనా సమస్యలుంటే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారులు, ఉద్యోగులు, మండల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



పంట పొలాలను శాస్త్రవేత్తల పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని వివిధ గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బి దిలీప్‌కుమార్, డాక్టర్ యు. నాగభూషణం, డాక్టర్ ఆర్. విశ్వతేజ జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ వరి పొలాలను, పత్తి చేనులను, మిర్చి తోటలను సందర్శించారు. పత్తిలో రసం పీల్చు పురుగుల అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వాటి నివారణకు డాఫెంతయిరాన్ అనే మందును 1.25 గ్రాములు లేదా అసిఫేట్ 1.5 గ్రా లీటర్ నీరు చొప్పున కలిపి పిచికారి చేసుకుకోవాలని సూచించారు. ప్రస్తుతం మిర్చి తోటలో తామర పురుగు గమనించామని, వీటి నివారణకు ఫిప్రోనీల్ 2 మిలి లేదా స్పినోసాడ్ 0.3 మిల్లి లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వరి నూతన చిరుసంచి వంగడాలను రైతు పొల్లాలో పరీక్షించి వాటి పనితనాన్ని పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారులు వాసుదేవ రెడ్డి, ఐలయ్య వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జెన్కోలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

సీఈకి తాడిచెర్ల భూ నిర్వాసితుల వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రజాభిప్రాయ సేకరణ-2008లో ఇచ్చిన హామీల ప్రకారం తాడిచర్ల కాపురం గ్రామాల భూ నిర్వాసితులకు టీఎస్ జెన్కో కంపెనీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ మంగళవారం భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో జెన్కో సీఈ ప్రకాష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడారు. బొగ్గు తవ్వకాల కోసం భూసేకరణ చేస్తున్న సమయంలో జెన్కో అధికారులు నిర్వా సితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపరితలంలో కోల్పోయిన వ్యవసా య భూములు, ఇండ్ల నిర్వాసితులకు మూడు వేల ఉద్యోగాలు కల్పిస్తామని గతంలో హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవనోపాధికి ఆధారమైన భూములను కోల్పోయి మేము ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని,అధికారులు గతంలో చెప్పిన మాదిరిగా మా గ్రామంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి,బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఓసీపీకి డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లను వెంటనే తీసుకోని, సురక్షితమైన డిమాండ్ చేశారు. ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. నివాసముంటున్న ఇళ్లను సర్వే చేసి నెంబర్లు సైతం వేసి ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇండ్లకు పరిహారం, ప్యాకేజీ ఇవ్వడం లేదని, బ్లాస్టింగ్ దాటికి తట్టుకోలేక ఐకేడ్లు బీటలు వాడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి, కార్యదర్శి తాండ్ర సంతోష్ కుమార్, సలహాదారు ఇందారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

ఓసిత్రీ ప్రాజెక్టును నూతన జీఎం పరిశీలన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మరావుపేట రెవెన్యూ గ్రామ శివారులోని ఓసి త్రీ ప్రాజెక్టు కార్యాలయాన్ని మంగళవా రం భూపాలపల్లి నూతన జీఎం రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించి ప్రాజెక్టు స్థితి గతులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకు న్నారు. ఉపరితల గని ఉత్పత్తి, ఉత్పదాత రవాణా తదితర అంశాల వివరా లు, భూసేకరణకు సంబంధించిన ఇతర వివరాల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం ఓసిత్రీ క్రషర్ సైట్ ని సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా గనిలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి, గని అభివ ద్ధికి కావా ల్సిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కవింద్ర, పాజెక్ట్ మేనేజర్ బాను ప్రసాద్, ఆపరేషన్స్ మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ అరుణ్ ప్రసాద్, ఏరియా సర్వే ఆఫీసర్ దయాకర్, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్,సీనియర్ సర్వే ఆఫీసర్ కుమారస్వామి, సర్వే ఆఫీసర్ మన్నన్, ఏరియా అధికార ప్రతినిధి, అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో దేనినైనా సాధించొచ్చు

ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ఐకమత్యంతో దేనినైనా సాధించగలమని ముదిరాజ్ కులస్తులందరు కలిసి కట్టుగా ఏర్పాటు చేసుకున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమమే నిదర్శనమని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ముదిరాజ్‌ల పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వేర్వేరుగా వారు హాజరై మాట్లాడారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, జిల్లా సమగ్రాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గత సీఎం కేసీఆర్ అన్ని కులాల వృత్తులకు పథకాలను ప్రారంభించి ప్రోత్సహించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పుడిపుడే చేపపిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్, మాజీ జెడ్పీటీసీ జోరుక సదయ్య, మాజీ సర్పం చ్‌లు చదువు అన్నారెడ్డి, రాములు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,ముదిరాజ్ కులస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మున్సిపల్, పీఆర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి భూపాలపల్లి బస్టాండ్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్, సుభాష్ కాలనీ మీదుగా జంగేడు వైపు రోడ్డు



పనులు, డ్రైనేజీ పనులు ముందుకు సాగకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేనికారణంగా మురుగు నీరు రోడ్డు వెంట పారడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే త్వరితగతిన పెండింగ్‌లో ఉన్న రోడ్డు విస్తరణ, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, సిబ్బంది, పంచాయతీరాజ్ అధికారులు, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొండాయి ఇసుక క్వారినీ అడ్డుకున్న అటవీశాఖ అధికారులు

ఆరు వాహనాలు సీజ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండలంలోని దొడ్ల-కొండాయి సమీపంలోని జంపన్నవాగులో మంగళవారం మొదలైన ఇసుక క్వారీ పనులను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. రెవెన్యూ పరిధిలో గల భూముల్లో ఇసుక తవ్వకాలు జరుగుతున్నప్పటికీ ఆ ప్రాంతం అటవీశాఖ వన్య ప్రాణి సంరక్షణ పరిధి కావడంతో ఇసుక తరలింపును అడ్డుకున్నట్లు ఫారెస్ట్ రేంజర్ అబ్దుల్ రహమాన్ తెలిపారు. రెండు ప్రొక్లెయిన్స్ నాలుగు టిప్పర్లను ఉపయోగించిఇసుక క్వారీలో పనులు చేస్తున్నట్లు తమకు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి పరిశీలించి సీజ్ చేయడం జరిగిందన్నారు. వాహనాలను రేంజ్ కార్యాలయానికి తరలించామని ఆయన వివరించారు. సరైన అనుమతులు లేకపోవ డంతో వాహనాలను సీజ్ చేశామన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించి వారి ఆదేశాలకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.



నవతెలంగాణ ఎఫెక్ట్

కాగా కొండాయి సమీపాన జంపన్న వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాల పనులు జరుగుతు న్నట్లు ఇదే రోజు నవతెలంగాణ పత్రికలో ప్రత్యేక కథనం వచ్చింది. కథనానికి స్పందించిన అటవీశాఖ అధికా రులు క్వారీనీ పరిశీలించి సరైన అను మతులు లేవంటూ నిలి పివేసి వాహనాలను సీజ్ చేశారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మొదటి మండల మహాసభ ఊకే ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు ముందు ఎర్రజెండాలతో ప్రదర్శన చేసి జెండావిష్కరించారు. ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గారెంటీల్లో ఒకటి మాత్రమే అమలు చేశారని, మరో ఐదు నామమాత్రంగానే అమలవుతున్నాయని తెలిపారు. ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పి అనేక కొర్రీలు పెట్టిందని విమర్శించారు. వెంటనే రుణమాఫీ అమలు చేయకుంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మండలంలో ప్రధానంగా పోడు భూముల సమ







స్యను ఏజెండాగా తీసుకొని తమ పార్టీ మండలంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వ హించి, గిరిజనులకు హక్కు పత్రాలు వచ్చే దాకా పోరాటాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఫలితంగా అనేకమంది పోడు సాగుదారులకు హక్కు పత్రాలు వచ్చాయన్నారు. రూ.31వేల కోట్లు రుణమాఫీ చేస్తామని, రూ.18వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని అన్నారు. 33రకాల సన్నధాన్యం కు బోనస్ క్వింటాల్‌కు రూ.500 ప్రకటించి నిబంధనల పేరుతో యంత్రాలు తెచ్చి, సన్నధాన్యాన్ని కొలత వేసి తీసుకుంటామని పేర్కొనడం సరికాదని అన్నారు. మహిళలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించారని, పింఛన్ పెంచుతామని కొత్త పింఛన్ ఇస్తామని, పెండింగ్ పోడు భూములకు గిరిజనులకు, ఇతరులకు కూడా అందరికీ హక్కు పత్రాలు ఇస్తామని చెప్పి విఫలమైం దని విమర్శించారు. హామీల అ మలుకు భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శివర్గ సభ్యుడు బి రెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి, వివిధ గ్రామాల నాయకులు దాసరి క ష?, ఊకే నాగేశ్వరరావు, శేఖర్, తాటికొండ శంకర్, సత్యనారాయణ అలెం అశోక్, పాయం నారాయణ, భావన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, అంగన్‌వాడీ నాయకులు సరోజన, జమున తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ గిరిబాబుకు సన్మానం

నవతెలంగాణ -తాడ్వాయి

మండల నూతన తాసిల్దార్ బి గిరిబాబును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌శ్రేణులు కలిసి మంగళవారం ఘనంగా సన్మానించారు. రెవెన్యూ, భౌగోళిక పరిస్థితులు ప్రజల సమస్యలు తదిత అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండగల మల్లయ్య ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు, మాజీ సర్పంచులు పుల్లూరి గౌరమ్మ జాజ చంద్రం, చిడం బాబు రావు, ఇంద్రసేనారెడ్డి, నాయకులు అప్పాజీ రతన్, సిద్ధబోయిన వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

సరళ స్కానింగ్ మేనేజ్మెంట్‌కు నోటీస్

డిప్యూటీ చెంహెచ్ఓ విపిన్ కుమార్

నవతెలంగాణ- ములుగు



బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, ఫైర్ సర్టిఫికెట్, ధరల పట్టిక, డాక్టర్ల వివరాలు డిస్ప్లే చేయాల్సిన లోపాలను గమనించి సరళ స్కానింగ్ మేనేజ్మెంట్‌కు డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్ కుమార్ నోటీసు ఇచ్చారు. మంగళవారం ము లుగు లోని సరళ స్కానింగ్ సెంటర్‌ను జిల్లా మాత శిశు సంరక్షణ, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ బృందంతో కలిసి తనిఖీ చేసి రికార్డులను పరిశీ లించారు. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, ఫైర్ సర్టిఫికెట్, ధరల పట్టిక, డాక్టర్ల వివరాలు డిస్ప్లే లోపాలను గుర్తించి నోటీసు ఇచ్చినట్టు ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్, ఏమో దుర్గారావు పాల్గొన్నారు.

ఇండ్ల జాబితా తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు 6, 7 తేదీల్లో గ్రామ, మున్సిపాలిటీలో ఇండ్ల జాభితా (హౌస్ లిస్టింగ్) తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం నుండి హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సూపర్ వైజర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. 8వ తేదీ నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం కావాలని తెలిపారు. ఈ ప్రక్రియ 15రోజుల్లో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 12 మండలాలు, భూపాలపల్లి మున్సిపల్ పరిధి కలిపి 1,31,030 ఇండ్లు సర్వే నిర్వహణకు 993 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 842 మంది, పట్టణ ప్రాంతంలో 92 మందితో కలిపి మొత్తం 934 మంది ఎన్యూమరేటర్లను నియమించామని, రిజర్వ్ లో 109మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు గ్రామీణ ప్రాంతాలకు 92 మంది, పట్టణ ప్రాంతానికి 9 మంది, రిజర్వుడ్ లో 22 మంది మొత్తం 123 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లగా పీఎస్ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూ



మరేషన్ బ్లాక్‌గా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను నియమించామని, ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్నా భోజనం అనంతరం సర్వేలో పాల్గొనాలని సూచించారు. డేటా ఎంట్రీ సిబ్బందిని నియమించాలని అన్నారు. కాటారానికి సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లికి ఆర్డిఓ మంగిలాల్ నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. జిల్లా నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను నియమించినట్లు తెలిపారు. ఇంటింటి జాభితా సేకరణ, సర్వే ప్రక్రియ నిర్వహణను డివిజన్ నోడల్ అధికారు లు, మండల ప్రత్యేక అధికారులు, సూపర్ వైజర్లు, కోర్ టీమ్ అధికారులు పర్య వేక్షణ చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబూరావు, డిపిఓ నారాయణరావు, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



రేపు టీజీటీపీసీ చైర్మెన్ అయితప్రకాష్ రెడ్డికి సన్మానం : ఆత్మీయ సన్మాన నిర్వహణ కమిటీ

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం బీఎల్ఎం గార్డెన్‌లో రేపు(గురువారం) టీజీటీపీసీ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి ఆత్మీయ సన్మానం కార్యక్రమం రెడ్డిగాండ్ల (గాండ్ల) కుల సంఘం నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్టు మహాదేవపూర్ సహకార బ్యాంకు చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, కమిటీ అధ్యక్షులు రమేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు, శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరవు తారని తెలిపారు. అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనం తరం మహదేవపూర్ మండలకేంద్రంలో రెడ్డిగాండ్ల(గాండ్ల)కుల సంఘం ఆధ్వ ర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రంమంలో నాయకులు వేన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, అయిత రాజిరెడ్డి, అయిత రమేష్‌రెడ్డి, కేశవరెడ్డి, అంక్కిరేడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మద్క వెంకట్‌రెడ్డి, వేన్నపురెడ్డి దేవేందర్ రేడ్డి, పుప్పిరెడ్డి రంజిత్‌రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, కుంభం రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తికి గొప్ప చరిత్ర

మాజీ మంత్రి దయాకర్‌రావు

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ సాయుధ పోరాటంలో పాలకుర్తికి గొప్ప చరిత్ర ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు వర్ధంతి సందర్భంగా పాలకుర్తిలో నల్ల నరసింహులు విగ్రహాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, నల్ల నరసింహులు కుమార్తె చింతకింది అరుణ, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా దయాకర్‌రావు పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి గడ్డపై పోరాట వీరులు, కవులు, కళాకారులు జన్మించారని తెలిపారు. నల్ల నరసింహులు పోరాటం జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజలే భాగస్వాములై తెలంగాణను విముక్తి చేసుకున్నారు తప్పా ఢిల్లీ పార్టీలు తెలంగాణను విముక్తి చేయలేదని, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి అన్నారు. బిజెపి వీరుల పోరాటాలను వక్రీకరిస్తుందని, చరిత్రను అవహేళన చేస్తుందన్నారు. నల్ల నరసింహులు పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వీర మోహన్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, చింతకింది అరుణ, సోమా సత్యం, విగ్రహ కమిటీ బాధ్యులు మాచర్ల పుల్లయ్య, పోగు శ్రీనివాస్, బైరు భార్గవ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజ్, జిల్లా చేనేత సంఘం అధ్యక్షుడు చిటుకుల ఆంజనేయులు, కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, పద్మశాలి సంఘం కోశాధికారి కూరపాటి సుదర్శన్, మేడారపు సుధాకర్, మాన్యపు బుజేందర్ తదితరులు పాల్గొన్నారు

నేడు జనగామ మండల మహాసభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరేందర్



నవతెలంగాణ-జనగామ

నేడు (బుధవారం) జనగామ మండల సీపీఐ(ఎం) ఎనిమిదవ మహాసభను జయప్రదం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి బోడ నరేందర్ పిలుపునిచ్చారు. మండల సభ విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని ఎర్రగుళ్లపాడు గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ సీపీఐ(ఎం)8వ మండల మహాసభ సందర్భంగా బుధవారం సాయంత్రం ఏడు గంటలకు మండలంలోని ఎర్రగుళ్లపాడు గ్రామంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకు ముందు అదే గ్రామంలో సీపీఐ(ఎం)మండల నూతన కార్యాలయం ఉదయం 10 గంటలకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ పాల్గొని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం సీపీఐ(ఎం) 8వ మండల మహాసభ నిర్వహించనున్నామన్నారు. ఈమహాసభలో జనగామ మండలంలోని రైతులు, రైతుకూలీలు, కార్మికులు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి ఉద్యమ రూపాన్ని రూపొందించుకునేలా చర్చించనున్నట్లు తెలిపారు. సాయంత్రం7 గంటలకు నిర్వహించు భారీ బహిరంగ సభకు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జులకంటి రంగారెడ్డి హాజరువుతున్నారని తెలిపారు. ఈబహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్మికవర్గ పక్షాన పోరాట వారధి సీపీఐ(ఎం)ను ఆదరించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సాదం రమేష్

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్



ప్రజలకు, కార్మిక వర్గానికి అండగా నిలిచిన సీపీఐ(ఎం) పార్టీని ఆదరించాలని సీపీఐ(ఎం) పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. ఉత్తేజపూరితంగా జరిగిన 3వ మండల మహాసభలో మండలంలోని క్రిష్ణాజి గూడెం గ్రామానికి చెందిన కామ్రేడ్ సాదం రమేష్ నూతన మండల కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మండల కమిటీ సభ్యులుగా పోలు సంపత్, సాదం శ్రీనివాస్, కన్నెబోయిన రవి, ఆవుల ప్రభాకర్, అపరాధపు రాజు, బర్మ రవి లు ఎన్నికయ్యారు. మంగళవారం ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ 1991 విద్యార్థి దశలోనే ఉద్యమాలకు ఆకర్షితుడై ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా, గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అంచెలంచెలుగా నేటికీ ప్రజా సంబంధాలతో ప్రజల పక్షాన నిలబడి ఎర్రజెండా ఉద్యమవారధిగా అనేక పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. అన్నిరంగాల కార్మికవర్గ పార్టీయైన సీపీఐ(ఎం)ను ఆదరించి, ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) మహాసభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్



నవతెలంగాణ-జఫర్ గడ్

మండల కేంద్రంలో ఈనెల 10వ తేదీన గీతాంజలి పాఠశాలలో నిర్వహించనున్న మండల మహాసభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) తమ్మడపల్లి(జి) గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ అన్నారు.మంగళవారం మండలంలోని తమ్మడపల్లి(జి) గ్రామ కూడలిలో పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సీపీఐ(ఎం) ఆవిర్భావం నుంచి కార్మికులు, కర్షకులు పేదల పక్షపాతిగా పనిచేస్తుందన్నారు మండలంలో ప్రతి ఎకరాకు దేవాదుల సాగు నీరు అందించాలన్నారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితాను తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు గుండె బోయిన రాజు, నక్క యాకయ్య, ముక్కెర రాజు, గ్రామ నాయకులు, వేల్పుల పెదరాములు, ఎండీ.శంషోద్దీన్, ఎల్లయ్య, గౌరయ్య, రమేష్, యాదగిరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జీడికల్ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని జీడికల్ గ్రామంలో కొలువైన శ్రీవీరాచల జీడికంటి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం జీడికల్ నందు ఈ నెల14వ తేదీ నుండి 27వ తేదీ బుధవారం వరకు నిర్వహించబడు బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆలయ పరిసరాల పరిశుభ్రత, వాటర్ సప్లై, మొబైల్ టాయిలెట్స్ మొదలైన సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు మంగళవారం డీపీవో స్వరూప అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలన్ని సందర్శించి పరిశీలించారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలోఎంపిఓ రఘురామకృష్ణ, ఈఈశ్రీకాంత్, డీఈ వేణుగోపాల్, ఏఈ రోహిణి, పీఎస్ మల్లేష్, ఏఈఈ శ్రీను లుసమీక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

సమర్థవంతంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ



దొడ్డు, సన్నరకం వేర్వేరుగా కొనుగోళ్లు
కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మాయిశ్చరైజ్ వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణపై ఐకెపి, పిఎసిఎస్ నిర్వాహకులకు సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులకు క్షేత్రస్థాయిలో కొనుగోళ్ల కేంద్రాలను పర్యవేక్షించాలని, ఓపీఎంఎస్ ఎంట్రీ చేయడంలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టినందున కొనుగోళ్లు కేంద్రాలలో సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెంటర్ ఇంచార్జ్‌లు కేంద్రాలలోనే ఉండాలని, కేంద్రానికి తెచ్చిన ధాన్యం రైతు విక్రయించేంత వరకు బాధ్యత తీసుకోవాలన్నారు. తేమ శాతం రాని ధాన్యం మాయిశ్చరైజ్ వచ్చేవరకు ఆరబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షాలకు తడవకుండా రక్షణ కల్పించేందుకు టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం దొడ్డు, సన్నరకం తేమశాతం వివరాలను రిజిష్టర్ లో ముందుగా వేర్వేరుగా పెట్టుకొని నమోదు చేయాలన్నారు. దొడ్డురకం, సన్నరకం ధాన్యం వేర్వేరుగా కనిపించేలా మార్కింగ్ చేసుకోవాలన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.500 బోనస్ ప్రకటించినట్లు ప్రతి రైతుకు తెలియపరచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం తగదన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డీఎస్ వెంకన్న, డీఆర్‌డీఏ పీడీ వసంత, తహసీల్దార్లు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి





నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
సీపీఐ(ఎం) మండల మహాసభలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి స్థానిక యువకులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ బచ్చన్నపేట మండల 7వ మహాసభ పోచన్నపేట గ్రామంలో జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ పతకాన్ని జిల్లా కార్యదర్శి ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటవ్వ, రావుల రవీందర్‌రెడ్డి, మిన్నలాపురం ఎల్లయ్యలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కనకారెడ్డి హాజరై మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం దక్కన్ పీఠభూమికి అతి దగ్గరగా ఎత్తయిన ప్రాంతంగా ఉందని, ఈప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు పంటలు నష్టపోతున్నారని, బచ్చన్నపేట ప్రాంతంలో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. అలాగే బచ్చన్నపేట ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, జ్యూస్ మిల్లులు, కాటన్ మిల్లులు వరి పంటకు సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వలన పైచదువుల కోసం జనగామ ఆలేరు లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే వెళ్లలేక కూలి పనులలో వెళ్లాల్సి వస్తుందన్నారు. కాబట్టి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దవాఖానను కాగితాలలో మాత్రమే పదోన్నతిగా రాసుకున్నారు తప్ప సౌకర్యాలు లేక రాత్రి సమయాలలో డాక్టర్లు లేక రోగులు అనేక ఇబ్బందులుపడుతూ వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. కావున మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దావఖానలో అన్ని రకాల సౌకర్యాలు, వైద్య పరీక్షలు, ఆపరేషన్లు రాత్రి సమయాలలో డాక్టర్లను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బచ్చన్నపేట మండలంలోని చిన్న రాంచర్ల గ్రామ రెవెన్యూ శివారులో గల 174 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమండలంలో ఉన్న అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఎస్సీ బీసీ కార్పొరేషన్ రుణాల సాధన కోసం రాబోవు కాలంలో బచ్చన్న పేట మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, మండల ఇంచార్జ్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కారదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు బైరగొని బలరాంలు, బండకింది బల్ నారాయణ, పర్వతం నర్సింహులు, అన్నెబోయిన రాజు, తాడెం రాములు, ఎడబోయిన రవీందర్ రెడ్డి, ఇంజ ఎల్లయ్య, సిద్దులు, మల్లయ్య జనార్ధన్, నర్సింహస్వామి, కావ్య, మురళి, మని, రాజవ్వ, లక్ష్మీ కల్పన, ఈదమ్మ, రాణి, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ బ్రాండీ షాపులను నివారించాలి

నిబంధనలు పాటించని షాపుల అనుమతులు రద్దు చేయాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి
కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్‌కు వినతిపత్రం అందజేత..

నవతెలంగాణ-జనగామ



జిల్లాలోని వాడవాడనా మద్యం ఏరులై పారిస్తున్నా బెల్టు, బ్రాండీ షాపుల నివారణకు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ షేక్ రిజ్వానా భాషాకు అందజేశారు. ఈసందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఏరులై పారుతున్న మద్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని, ప్రజలు ప్రశాంతమైన జీవనం కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలో 48 లైసెన్స్ వైన్ షాపులు ఉన్నాయని, వీటి పరిధిలోని గ్రామాలలో జిల్లా మొత్తంలో వేలాదిగా బెల్టు, బ్రాండీ షాపులు బారు షాపులను తలపించే విధంగా ఉన్నాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఏరులై పారుతున్నా బెల్టు, బ్రాండీ షాపుల వల్ల యువత, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు మద్యానికి బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి మరీ మద్యం తాగుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. బెల్టు షాపులలో మద్యం అధిక ధరలకు అమ్ముతూ ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. మద్యం సిండికేట్ వ్యాపారులు బెల్ట్ షాపు వారికి రూ.పది నుంచి 20లకు క్వాటర్‌కు ఎక్కువగా విక్రయిస్తున్నారని తెలిపారు. ఇదే అణువుగా బెల్ట్ షాపు నిర్వాహకులు దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రజల మధ్య అనేక గొడవలు మద్యం కారణంగా జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా కుటుంబ కలహాలు రోజురోజుకు పెరిగి పోలీస్ స్టేషన్లలో కోర్టుల చుట్టూ ప్రజలు తిరుగుతున్న దయనీయ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తక్షణమే బెల్టు షాపులను నివారించి నిబంధనలను పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకోవలసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు చెప్పినప్పటికిని పట్టించుకోవడం లేదన్నారు. మామూళ్లకు అలవాటు పడి గాలికి వదిలారని తెలిపారు. పట్టణంలో బ్రాండీ షాపుల వల్ల ట్రాఫిక్‌కు సమస్యలు, దానివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాగే హైవే రోడ్డు 163 పైన పెంబర్తి, నెల్లుట్ల బ్రిడ్జి కింద వైన్ షాప్ వల్ల రోడ్డు ప్రమాదాలు అనేకం జరిగి ప్రాణాలు కోల్పోయిన వాళ్ల కుటుంబం రోడ్డున పడ్డవాళ్ళు అనేకం ఉన్నారని కలెక్టర్‌కు వివరించారు. తక్షణమే బెల్టు షాపుల నివారణ చర్యలు చేపట్టడం కోసం రెవెన్యూ, ఎక్సైజ్ డిపార్టుమెంటును సమన్వయం చేస్తూ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని వైన్ షాపులన్నీ తనిఖీలు నిర్వహించి నిబంధనలను పాటించని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బెల్ట్ షాపుల నిర్వహణపై ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజలందరిని సమీకరించి దశలవారి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈఅంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజయేందర్, డీవైఎఫ్ఐ నాయకులు కనుకచారి, ఎస్ఎఫ్ఐ నాయకులు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మంత్రి కొండ సురేఖను కలిసిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు దోహదపడుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం దేవాదాయ, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి కొండ సురేఖను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కలిసి పాలకుర్తి నియోజకవర్గం సమస్యలను వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఆలయాల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని వివరించామన్నారు. మంత్రి సురేఖ స్పందించారని ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈనెల 7న పాలకుర్తి నియోజకవర్గంలోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని కోరామని తెలిపారు.

సోమన్నను దర్శించుకున్న ప్రభుత్వ పీపీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామిని మహబూబాబాద్ జిల్లా పీపీ వెంకటేశ్వర్లు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పీపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకొని లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పీపీ వెంకటేశ్వర్లుకు పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాల్లోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు ఉపాధ్యాయులు, అధ్యాపకులు వరంగల్ - ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజక వర్గ ఓటర్లుగా నేటివరకు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. 2025 మార్చిలో వరంగల్ - ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఓటర్లుగా ఈమూడు ఉమ్మడి జిల్లాలలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు నమోదుకు అర్హులు అవుతారన్నారు. నవంబర్ 2018 నుంచి నవంబర్2024 మధ్య ఈ ఆరేండ్లలో కనీసం మూడు సంవత్సరాలు సెకండరీ పాఠశాలలు, కళాశాలల్లో పని చేసి ఉండాలన్నారు. నవంబర్2021 ముందు నియామకమైన తర్వాత విశ్రాంత ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటర్లుగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అందరూ ఆన్‌లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఉన్నత విద్యావంతులై ఉండి, ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయ వర్గం ఓటు తమ ప్రాథమిక హక్కుగా, ఓటరుగా నమోదు కావడం తమ కర్తవ్యమని, ఓటు వేయడం తమ బాధ్యతగా భావించి ఓటరు నమోదు, ఓటింగ్ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషించి సమాజానికి దిశానిర్దేశకంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయప్రకాష్, జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండల అధ్యక్షులు కోరుకొప్పుల రాజు, ప్రధాన కార్యదర్శి ముడిదె రాము, ఎం.పూర్ణచందర్, ఫకీర్ దాస్, టి.శ్రీనాథ్, జి.రవి, బి.శ్రీకాంత్, చక్రాధర్, రవి కుమార్, ఖాదర్ పాష, వై.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు నేడే చివరి తేదీ

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు



నవతెలంగాణ-జనగామ

మార్చిలో జరగనున్న ఖమ్మం, వరంగల్,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కొరకు ఓటర్ నమోదు ప్రక్రియకు నేడే (6వ తేదీ బుధవారం) చివరి తేదీ అని అర్హత కలిగిన ఉపాధ్యాయులు వెంటనే నమోదు చేసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో భాగంగా మంగళవారం జనగామ మండలంలోని జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ షామీర్ పేట, తెలుగు కాంప్లెక్స్‌లను సందర్శించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోమారు మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ నిజాయితీగా, ఉపాధ్యాయ సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం పనిచేస్తూ అందరికి అందుబాటులో ఉండే నిరాడంబర నేతగా, సమస్యలపట్ల సంపూర్ణ అవగాహన నేత నర్సిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని తలెత్తుకునేలా చేసిన నర్సిరెడ్డి సేవలను గుర్తించి టీఎస్ యూటీఎఫ్ మరోమారు అభ్యర్థిగా పోటీలో నిలిపిందన్నారు. దీనికి అనేక ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. వారి గెలుపు ఉపాధ్యాయుల గెలుపుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు గూడేల్లి కృష్ణ, కనకయ్య ఉప్పలయ్య, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా సింగపురం నాగయ్య నియామకం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



స్టేషన్ ఘనపూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగపురం నాగయ్యను మంగళవారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్‌గా నియమిస్తూ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరి ప్రీతం ఆదేశానుసారం జిల్లా చైర్మన్ మహేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని స్వీకరించారు. గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలూ కష్టపడుతున్న తీరును గుర్తించి అధిష్టానం ఆదేశానుసారం ఈనియామకం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటు పడుతున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్‌గా పార్టీ కోసం పని చేయడానికి అవకాశం కల్పించిన రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సింగపురం ఇందిర, జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఇతర నాయకులు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శక్తికి మించి పని చేస్తానన్నారు.

చైన్ స్నాచింగ్ కలకలం..!

నవతెలంగాణ-జనగామ

మెడ మీద నుంచి బంగారు చైను లాక్కెళ్ళిన చైన్ స్నాచింగ్ సంఘటన జనగామ జిల్లా కేంద్రంలో కలవర పరుస్తుంది. బాధితులు వివరాల ప్రకారం..

జనగామ జిల్లా కేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ గదిలోకి విద్యార్థి పేరుతో గుర్తుతెలియని దుండగుడు చొరబడ్డారు. లైబ్రరీ రికార్డ్ అసిస్టెంట్ ఉపేందర్‌పై దాడి చేసి మెడలోని రెండు తులాల గోల్డ్ చైన్‌ను ఎత్తుకెళ్లారు. అంగవైకల్యుడైన ఉపేందర్ ప్రతిఘటించినప్పటికిని ఫలితం లేకుండా పోయింది. పెనుగులాడుతుండగానే దుండగుడు అక్కడి నుండి పరారయ్యాడు. పట్టపగలు వ్యక్తిపై దాడి చేసి మెడలోని బంగారు చైన్‌ను దుండగుడు ఎత్తుకెళ్లడంతో పట్టణంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రతిఘటనలో గాయాలైన ఉపేందర్‌ను కళాశాల యాజమాన్యం ఆస్పత్రికి తరలించారు. ఈఘటనపై కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీఐ దామోదర్‌రెడ్డి సీసీ కెమెరాలు ఫుటేజీని పరిశీలించి దుండగుని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

5

బుధవారం నవంబర్ 06, 2024 www.navatelangana.com



సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల రైతాంగం నెక్కొండలో ప్రారంభమైన సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎడ్లనరేష్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు సేవలు అందించడమే లక్ష్యంగా, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తిని విక్రయించే రైతులు తమతో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్, పట్టాదారు పాసుపుస్తకం లేదా పహానీ తీసుకొని రావాలన్నారు. అదేవిధంగా పత్తి మద్దతు ధర ఎనిమిది శాతం తేమ ఉంటే రూ.7521, 9 శాతం తేమ ఉంటే రూ.7445, 10 శాతం తేమ ఉంటే రూ.7370 ధర ఉంటుందని తెలిపారు. రైతులు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తహసీల్దార్‌ను కలిసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు



నవతెలంగాణ- దంతాలపల్లి

దంతాలపల్లి నూతన ప్రెస్ క్లబ్ మండల కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఊడుగుల ఐలేష్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, పంతం సురేందర్, ముఖ్య గౌరవ సలహాదారుడు భూపతి కాశయ్యగౌడ్, కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా తహసీల్దార్‌చంద్రరాజేశ్వర్‌రావును కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల గురించి అడుగగా తహసీల్దార్ సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం కొనుగోలు కేంద్రాల నిర్వహణ జరగాలి

తహసీల్దార్ చంద్ర రాజేశ్వరరావు



నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలోని దంతాలపల్లి, పెద్ద ముప్పారం, పెద్ద ముప్పారం-2, కుమ్మరి కుంట్ల, రేపోనితో పాటు ఆయా గ్రామాల్లో 10 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ధాన్యం కొనుగోలు విధానం, వరి ధాన్యం పుస్తక నిర్వహణపై తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో నిర్దేశించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోళ్లను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిగేలా కొనుగోలు నిర్వాహకులు పూర్తిస్థాయిలో చూసుకోవాలని సూచించారు. రోజువారి పుస్తక నిర్మాణ, స్టాక్ రిజిష్టర్, ట్రాక్ సీట్లను ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో రికార్డు భద్రపరుచుకోవాలని సూచించారు. ఈసమావేశంలో మండల వ్యవసాయ అధికారి పిల్లి వాహిని, డిప్యూటీ తహసిల్దార్, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ నజీముద్దీన్, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి మురహరి దీక్షిత్ కుమార్, ఇరుగు ఉదయ్ కిరణ్, శిరీష, పీఏసీఎస్ సీఈవో తండా వెంకన్న, నిర్వాకులు అశోక్, యాకయ్య, సురేష్, వెంకన్నలు పాల్గొన్నారు.

ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉద్యోగులందరూ ఐకమత్యముగా ఉన్నప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు సాధించుకోవచ్చని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ కార్యవర్గము ఎన్నికలు డీఆర్ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన అనంతరం సమావేశంలో మాట్లాడుతూ 33 జిల్లాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో సామరస్య పూర్వకంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరిని అభినందించారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మార్చి నెల వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మార్చి నెల వరకు ఉద్యోగులు అర్థం చేసుకోవాలని అడగడం వలన ఉద్యోగుల సమస్యలపై మార్చి నెల వరకు వేచి చూడాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఉద్యోగుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేసేందుకు వెనుకంజ వేసేది లేదన్నారు. కార్యవర్గ ఎన్నికలలో జిల్లా అధ్యక్షునిగా మహ్మద్ రఫీక్, కార్యదర్శిగా కొప్పు ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వేల్పుల శ్రీనివాస్, కోశాధికారిగా రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ జగదీశ్వర్ వేముల సురేష్, కృష్ణవేణి, జాయింట్ సెక్రటరీగా సదానందం, తిరుపతిరెడ్డి, డాక్టర్ ప్రియదర్శిని ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోములాల్, పబ్లిసిటీ సెక్రటరీగా రాజేంద్రప్రసాద్, ఆఫీస్ సెక్రటరీగా గణేష్, కల్చరల్ సెక్రటరీగా సంజీవ, స్పోర్ట్స్ అండ్ గేమ్ సెక్రటరీగా మున్వర్ బేగ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా వీరన్న శ్రీనివాస్, అప్సర్ భాషా, జ్యోత్స్నలు ఎన్నిక కాబడ్డారు. ఈసమావేశంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, కోశాధికారి ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, ఎన్నికల అధికారులు వేలాద్రి రాకేష్‌రెడ్డి, కిరణ్ మహబూబాద్ ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, డీపీఆర్‌వో రాజేంద్రప్రసాద్, మహబూబాబాద్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్‌చారి, కృష్ణార్జునరావు, లవరము, ఎల్లయ్య రవీందర్‌రావు, వివిధ శాఖల గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు



నాగుల చవితి సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో గల నాగేంద్ర స్వామి పుట్ట వద్ద భక్తులు మంగళవారం ఉదయం తెల్లవారుజాము నుండి మొక్కులు చెల్లించుకున్నారు. పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. పుట్ట వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులకు 9వ వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్ చకిలెల అలివేణి నాగరాజు సహకారంతో చకిలేల మణిరాజ్, ఫణిరాజ్ దంపతులు భక్తులకు అన్న ప్రసాదం అంద చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నాగేంద్ర స్వామికి పూజలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-పెద్దవంగర:

రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. అధికారులు, రైతులకు మ్యాశ్చర్ వచ్చే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూరైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలన్నారు. కేంద్రాలలో మౌళిక వసతులు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 226 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని చెప్పారు. నాణ్యతా ప్రామాణాలు పాటించాలని, శుద్ధి చేసిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. 40 కిలోల 600 గ్రాములు తూకం వేయాలన్నారు. కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తోందన్నారు. పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లను వెంట తెచ్చుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేయగానే వెంటనే ఆన్‌లైన్ పూర్తి చేసి, రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే ప్రయత్నం చేయాలన్నారు. కొనుగోలు నిర్వాహకులు కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. కేంద్రాల్లో అవకతవకలు చోటు చేసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, పిల్లలకు అందిస్తున్న పోషక ఆహార వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఆర్డీవో మధుసూదన్ రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, ఏపీఎం రమణాచారి, మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి, పీఏసీఎస్ సీఈవో మురళీ, సెంటర్ నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెట్టిన మోడీ ప్రభుత్వం

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

కార్పొరేట్ శక్తులకు దేశాన్ని మోడీ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ విమర్శించారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని సీపీఐ(ఎం) పార్టీ ఒకటవ ఏరియా కమిటీ మహాసభ సమ్మెట రాజమౌళి, చాగంటి భాగ్యమ్మల అధ్యక్షతన జరిగింది. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా సాధుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రజల సొమ్మును, దేశ సంపదను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతుందన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదల పొట్టలు కొడుతుందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ శక్తులు అధికారంలో ఉండడం వలన ఇతర మతాలపై, మైనార్టీలపై రోజురోజుకు దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని విమర్శించారు. పెట్టుబడి దారి అనుకూల ఆర్థిక విధానాలను అమలుపరుస్తూ బీజేపీ దేశాన్ని అధోగతి పాలు చేస్తుందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి అదానికి మాత్రం రుణాలు మాఫీ చేసి వాళ్ల మెప్పు పొందారన్నారు. సాధారణ ప్రజల కోసం, ఆత్మగౌరవం తల ఎత్తుకొని బతకడం కోసం సీపీఐ(ఎం) పార్టీ ఈకర్తవ్యాన్ని తీసుకొని పనిచేస్తుందన్నారు. శ్రమద్వారానే ఉత్పత్తి అవుతుంది శ్రమను గౌరవించాలనేది కమ్యూనిస్టు పార్టీ నినాదమన్నారు.



శ్రామికుడే అందరికన్నా గొప్పవాడు అన్నారు. ఇదే స్ఫూర్తి తోటే ఉద్యమించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఏరియా కమిటీ 11 మందితో ఎన్నుకున్నారు. కార్యదర్శిగా రావుల రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, చీపిరి యాకయ్య హేమానాయక్, కుమ్మరి కుంట్ల నాగన్న, గౌను వెంకన్న, తోట శ్రీనివాస్, వాంగుడోత్ రమాదేవి, ఎర్ర శ్రీనివాస్. పీఎన్ఎం జిల్లా కార్యదర్శి నక్క సైదులు పాల్గొన్నారు.

ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌కు నూతన భవనాన్ని నిర్మించాలి



ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కురవి

ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ (గర్ల్స్) నూతన భవనాన్ని నిర్మించాలని, మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ సునీల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని గొప్పగా చెప్పుకునే ప్రజాప్రతినిధులు ఎస్సీ హాస్టల్ గర్ల్స్ విద్యార్థినిలు నివసిస్తున్నటువంటి ప్రైవేటు వసతి భవనం కూలిపోయే పరిస్థితిలో ఉన్నా కూడా పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు పదవుల మీద ఉన్న శ్రద్ధ పిల్లల భవిష్యత్తు మీద లేదన్నారు. మండల కేంద్రంలోని ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్ గర్ల్స్ అద్దె భవనంలో ఉంటున్నారని, ఇప్పుడున్నటువంటి అద్దె భవనం కూడా కూలిపోయే దయనీయ పరిస్థితిలో ఉందని, లోపల పెచ్చులూడి అద్దె భవనం ఎప్పుడు కూలిపోతుందోనని విద్యార్థులు క్షణంక్షణం భయంతో గడుపుతున్నారన్నారు. సరైన టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ గర్ల్స్ నూతనంగా నిర్మించాలన్నారు. నూతనంగా నిర్మించేంతవరకు ఇప్పుడున్న అద్దె భవనం ఖాళీ చేసి వేరొక నూతన అద్దె భవనానికి షిఫ్ట్ చేయాలని కోరారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని ఎడల విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టరేట్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, నాయకులు వైష్ణవి, మానస, పావని, మౌనిక, చందు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు ఎదురుచూపులు..!

అదును చూసి దళారుల రంగ ప్రవేశం

నవతెలంగాణ- దంతాలపల్లి

ధాన్యం చేతికి రావడంతో కొనుగోలు కేంద్రాల కోసం రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ధాన్యం కోతలు పూర్తి చేసుకుని రాశులుగా పోగుచేసి కొనుగోలు కేంద్రాల కోసం పడి గాపులు కాస్తున్నారు. మండలంలో 10 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించవలసి ఉండగా నేటికి కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ఎక్కడ అకాల వర్షాలు కురిస్తే తీవ్రంగా నష్టపోతామని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొంటామని ప్రభుత్వం పలుమార్లు ప్రకటించింది. కాని నేటికీ ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగానే ప్రారం



భించి, కొన్ని గ్రామాలలో ప్రారంభించనే లేదు. దీంతో రైతులు చేతికొచ్చిన వరి పంటను కోసి ఆరబెడుతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దిక్కులేని పరిస్థితుల్లో రైతులు దళారులకు విక్రయించి నష్టపోతున్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నారే కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేకపోవడంతో తాము దళారులను ఆశ్రయించి నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ పరిశీలన..

మంగళవారం మండల కేంద్రంతో పాటు పెద్ద ముప్పారం గ్రామంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించి జనాభా లెక్కలను అడిగి తెలుసుకున్నారు. పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులు అమ్ముకొని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందేలా అధికారులు రైతులకు సహకరించాలని సూచించారు.

ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్

హాజరుకానున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పాలకవర్గానికి స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రజలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7న (గురువారం) వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, ప్రభుత్వ ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ కడియం కావ్య మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, విశిష్ట అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో రూ.18 కోట్ల వ్యయంతో ఆరు బ్రిడ్జిలకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు ఈప్రమాణ స్వీకార మహోత్సవానికి స్థానికులు రైతులు, పార్టీ శ్రేణులు అధిక



సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,ఎఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మాజీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, మహిళ నాయకురాలు వెలుగు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు ఎప్పటికీ ఎల్లవేళలా అండగా ఉంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన పం దుల వెంకటేశ్వర్లు అనే రైతు అప్పుల బాధతో ఇటీవలే ఆత్మహత్య చేసుకోగా మం గళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులఅర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాకయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ అంకుష్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డిని పరామర్శించిన చీకటాయపాలెం గ్రామ నాయకులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ఇటీవల తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో వేదిక కూలిన ఘటనలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స అనంతరం బంజారాహిల్స్‌లోని ఆమె స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మంగళవారం మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తండా రవియాదవ్, బొలగాని మురళీగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పరామర్శించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె దయాకర్‌గౌడ్, వేల్పుగొండ ముత్తయ్య నాయకులు పాల్గొన్నారు.



లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

నల్లు సుధాకర్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

నవతెలంగాణ-కురవి

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో క్షేత్ర స్థాయిలో పారదర్శకత పాటించి అర్హులైన పేదలకు లబ్ధిచేకూర్చాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ కురవి గ్రామ కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లలో జరిగిన అవకతవకలు కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల పేరుతో ఏకపక్ష ఎంపిక చేయకుండా, గ్రామసభలు నిర్వహించి అధికారులే లబ్ధిదారులను ఎంపికచేసి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, డిసెంబర్ 25 నుండి పార్టీ శతజయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, గ్రామ కార్యదర్శి తురక రమేష్, దూదికట్ల సారయ్య నిలుగొండ నాగేశ్వరరావు, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులతో స్పందించిన యువనాయకుడు

చెరువుకట్టకు మరమ్మత్తులు

నవతెలంగాణ-చిన్నగూడూరు



జయ్యారం రామసముద్రం కట్ట గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు వల్లూరి చెన్నారెడ్డి స్పందించి సొంత ఖర్చులతో కట్టకు మరమ్మత్తులు చేయించారు. చేశారు. కార్తిక పౌర్ణమి కందికొండ జాతర సందర్భంగా భక్తులకు మార్గ మధ్యలో ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెవుల రాధా, ముత్తయ్య, గ్రామ అధ్యక్షులు ప్రభాకర్, యూత్ అధ్యక్షులు యాకన్న, నవీన్, చెవుల సతీష్, మనోజ్, సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

వివేకవర్ధిని పాఠశాలలో దాశరథి వర్ధంతి..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో మంగళవారం దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ దాశరథి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతును తన సాహిత్యం ద్వారా వినిపించిన మహాకవి దాశరథి అన్నారు. నిజాం ప్రభువును ఎదిరిస్తూ, తెలంగాణ విముక్తి కోసం అనేక రచనలు చేశాడన్నారు. దాశరథి కృష్ణమాచార్య మన మహబూబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడన్నారు. ఈకార్యక్రమంలో గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-ఇనుగుర్తి



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని మండల విద్యాశాఖ అధికారిని రూపారాణి మండల నాయకులతో కలిసి పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రూపారాణి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, పరిసరాల అవగాహన పెంపొందించే దిశలో నిర్వహించే ఈప్రతిభ పరీక్షను అందరూ విద్యార్థుల చేత రాయించే బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జేవీవీ మండల ప్రధాన కార్యదర్శి పున్నం కవిత, గౌరవ అధ్యక్షులు చిన్నాల కట్టయ్య, గంజి వీరేందర్ రెడ్డి, చెకుముకి కన్వీనర్ జననగందుల చంద్రమోహన్, హెల్త్ కన్వీనర్ బూర రజినీకాంత్, కమిటీ ఉపాధ్యక్షులు అన్నం యాకయ్య, ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఆషా, ఉపాధ్యాయులు హమీన్ కౌస్, పీఈటీ ప్రణయ్, సప్న, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఎంఈవోకు సన్మానం



నవతెలంగాణ-బయ్యారం:

మండల ఎంఈవోగా పనిచేసి బదిలీపై వెళ్లిన భూక్య పూల్‌చంద్‌ను మంగళవారం మండ లంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మండల కేం ద్రంలోని జడ్పీహెచ్ఎస్ బయ్యారం పాఠశాల నందు ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘ నాయకులు, కాంప్లెక్స్ హెచ్ ఎంలు, ఉపా ధ్యాయిని, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తాడ్వాయి మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చెప్పల రాజకుమార్, ఉపా ధ్యక్షులుగా ఎరంగారి వెంకట్, భయ్యా రమేష్, ప్రధాన కార్యదర్శి బాసాని సురేష్, సహాయ కార్య దర్శిగా వెంకటాచారి, దుబాసి సుధాకర్, కోశాధికారిగా గోరంటల అశోక్, గౌరవాధ్యక్షులు గా కొండబత్తుల లక్ష్మణ్, కొత్తూరి సాంబయ్య, ముఖ్య సలహాదారుగా మద్దెబోయిన సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి పిఎంపి సేవలు మరువలేనివని అన్నారు. గ్రామీణ వైద్యులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించి వారికి ప్రభుత్వ పరంగా ప్రత్యేక గుర్తింపుగా సర్టిఫికెట్స్ అందజేయాలని తెలిపారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్, ఐఎంఏ, హెచ్ఆర్డీ పేరుతో గ్రామీణ వైద్యుల క్లినిక్లపై కొందరు డాక్టర్లు చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ వైద్యులు ఆర్ఎంపీలు, పీఎంపీలు పాల్గొన్నారు.



రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

దాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. దొడ్డు రకం దాన్యం బస్తాలు విడివిడిగా భద్ర పరచాలని, రకాలు గుర్తించడానికి వీలుగా చెరిగిపోకుండా గుర్తులు వేయాలన్నారు. కొనుగోలు చేసిన దాన్యం ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేసేందుకు, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. మిల్లర్లు దాన్యం దిగుమతికి జాప్యం జరుగకుండా హమాలీలను సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి మన జిల్లాకు దాన్యం రాకుండా సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల డిఎం రాములు, పిఏ సీఎస్ చైర్మన్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



నాగులమ్మ జాతరకు పోటెత్తిన జనం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలం పంది పంపుల గ్రామంలో శ్రీ నాగులమ్మ జాతర మహోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ ఎలుకటి సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆలయ పూజారులు దామెర రమేష్ శ్రీవిద్య హెూమం నిర్వహించారు. అర్చకులు కాగితపు గణపేశ్వరచారుల ఆధ్వర్యంలో నాగులమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి ప్రజలు తరలొచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దామెర కిరణ్ ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎలుకటి సదానందం, కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శులు వావిలాల రాజేందర్, దామెర నరేష్, దామెర సురేష్, దామర శ్రీనివాస్, ఇటికాల సమ్మక్క, బోధలు పోశక్క, కేశవులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు



నవతెలంగాణ-గణపురం

కార్తీక మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు, గణప సముద్రం సరస్సు కట్టపై కొలువైన దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు, కోట గుళ్ళ అర్చకులు జూలపల్లి నాగరాజు తీర్థప్రసాదాలు అందజేశారు.



అంతర్ జిల్లాస్థాయికి 'ఎంజీఎం' విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని. చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ విద్యార్థి ఎస్జిఎఫ్ఐ క్రీడల్లో అంతర్ జిల్లాస్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ సతీష్ తెలిపారు. ,గ్రామీణ స్థాయి విద్యార్థిని, విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నవంబర్ 5వ తేదీన మండల స్థాయిలో జరిగిన ఖోఖో అండర్-17 విభాగంలో చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి రాసమల్ల సిద్ధార్థ ఎంపికయ్యారు. ఇంతటి ఘనత సాధించడానికి విశిష్ట సేవలు అందించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్, రమేష్ను పాఠ శాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్, డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ అభినందనలు తెలిపారు

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి పోలీసులు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు జవహర్ నగర్ కాలనీలోని మాలోతు రవి ఇంటి ఆవరణలో తనిఖీ చేపట్టారు. ఐదుగురు నూనెటి కుమారస్వామి, పోతురాజు సురేష్, జంగేటి మల్లయ్య, వెంపటి సురేందర్, మాలోతు రవి పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వారి వద్ద రూ.22వేల110నగదుతో పాటు పేక ముక్కలు లభించాయని, వాటిని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నాగులమ్మ ఆలయంలో నాగుల చవితి వేడుకలు

నవతెలంగాణ-మంగపేట

నాగుల చవితిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని వాగొడ్డు గూడెం గ్రామ పంచాయతీ పరిధి లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలోనీ శ్రీ నాగులమ్మ ఆలయంలో నాగుల చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం తెల్లవారు జామునుండే సందర్శకులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాల జన సందోహంతో కిటకిటలాడాయి. ఆలయంలోని నాగులమ్మ పుట్ట వద్ద ఆలయ ప్రాంగణం లో ఉన్న శివాలయంలో కంకవనం లోని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేసి పిండి వంటల తో చేసిన ప్రసాదా లను, పండ్లను, పుష్పాలను సమర్పించారు. అనం తరం పుట్టలో పాలు పోసి దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు.







ప్రధాన ఆలయంలోని నాగులమ్మ ను దర్శించుకొని అర్చనలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన సంధర్శకులకు ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణస్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సైబర్ క్రైమ్ పట్ల అప్రమతంగా ఉండాలి

ఎస్సై సందీప్ కుమార్

నవతెలంగాణ-రేగొండ

సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేగొండ ఎస్సై ఎన్. సందీప్కుమార్ అన్నారు. మంగళవారం గోరికొత్తపల్లి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన అజ్మీర గణేష్ సైబర్ క్రైమ్ బారీన పడగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 10రోజుల క్రితం గుర్తు తెలియని నెంబర్ నుండి గణేష్కు మెసేజ్ వచ్చింది. ఆ తర్వాత ఆదిత్య అని టెలిగ్రామ్ లింకు పంపించి జాయిన్ అవ్వాలని, ఇందుకు కొంత అమౌంట్ జమ అవుతుందని చెప్పి వివిధ టాస్కులు ఇచ్చాడు. టాస్కల ద్వారా గణేష్ రూ.2,15,000 పోగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇలా కొత్త నెంబర్ నుండి మెసేజ్ గాని టాస్కులు గాని వస్తే కంప్లీట్ చేసి, డబ్బులు పోగొట్టుకొని మోసపోవద్దని తెలిపారు. ఎవరైనా మోసపోతే 1930 సైబర్ క్రైమ్ నెంబర్కు సమాచారం ఇవ్వాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో భూమి లేని ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు, అన్నివర్గాల నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి వారిని ఆదుకోవాలని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. మంగళవారం మహాదేవపూర్ మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రాథోడ్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షులు మేరుగు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి మోటాము వెంకటేశ్వర్లు, మండల సయుక్త కార్యదర్శి కొండపల్లి రాములు, సురేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..



మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని నారాయణపురం గ్రామంలో ఇటీవల ఏడునూతుల శశిరేఖ, గణపాక సూరమ్మ, వివిధ కారణాలతో మృతి చెందారు. మంగళవారం బాధిత కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బీఆర్ఎస్ రేగొండ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి, నాయకులు ఇంగే మహేందర్, బండి రమేష్, చంద్రాకర్ రెడ్డి, మోటం మొగిలి, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ తీర్మార్ మల్లన్నను కలిసిన బీసీ సంఘం నేతలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కాటారం డివిజన్కు చెందిన బీసీ సంఘం నేతలు ఎమ్మెల్సీ తీర్మర్ మల్లన్నను మంగళవారం హైద్రాబాద్లో కలిశారు. బీసీ కులగణనలో తలెత్తే ఇబ్బందులను, బీసీ సమస్యలను మల్లన్న దృష్టికి తీసుకెళ్లారు. గతంలో అన్ని బీసీ సంఘాలు రెడ్డి గాండ్ల కులస్థులు బీసీలు కాదని చేసిన పోరాటంలో భాగంగా నాటి ప్రభుత్వం వారు బీసీలు కాదని,రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారని వారికి బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వద్దని ఆదేశాలు జారీ చేసిందన్నారు. వారు ప్రస్తుతం జరుగుతున్న కులగణనలో మళ్ళీ బీసీలుగా గుర్తించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడతామన్నారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి బీసీ కులాల పక్షపాతిగా న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు నిడిగొండ మైనర్ బాబు, మహాదేవపూర్ మండలం నాయకులు జాగృతి మహేష్, కుమ్మరి సంఘం నాయకులు సముద్రాల తిరుపతి, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు విజయగిరి సమ్మయ్య, మహాదేవపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు గడ్డం స్వామి, యాదవ సంఘం నాయకులు ఆత్మకూరి స్వామి పాల్గొన్నారు..



ప్రజాస్వామ్యానికి మూల స్తంభం 'ఓటు'

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం

నవతెలంగాణ -ములుగు

భారత ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూల స్తంభం అని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం పేర్కొన్నారు. ములుగు జిల్లా స్వీప్, కళాశాల స్వీప్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఓటర్ నమో దు, ఓటు హక్కు వినియోగం, ఓటు ప్రాధాన్యత వంటి అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని దాని ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలని అన్నారు. జనవరి 1, 2025 వరకు 18ఏండ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవా లని అన్నారు. ముఖ్య వక్తగా ములుగు నియోజకవర్గ స్వీప్ కన్వీనర్ ఏ సతీష్ హాజరై ఓటింగ్ నమోదు ప్రక్రియ గురించి వివరించారు. ఈ నెల 9, 10వ తే దీలలో ఓటర్ ప్రత్యేక నమోదు ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్ వద్ద ఓటర్ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాల స్వీప్ కన్వీనర్, రాజనీతి శాస్త్ర ఉపన్యాసకరాలు డాక్టర్ పి. ఉదయశ్రీ మాట్లాడుతూ కళాశాలలో స్వీప్ కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి బాలయ్య, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ భాస్కర్, టిఎస్కెసి కన్వీనర్ డాక్టర్ ఎస్ కవిత, కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ జె సోమన్న, స్వీప్ కమిటీ స భ్యులు డాక్టర్ శంకర్, ఆర్, తేజో లత, అధ్యాపకులు డాక్టర్ సరిత, డాక్టర్ నాగ మణి, రాధిక, శిరీష, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి విజిత హత్యార్ రమేష్, మౌలానా, అనిత, నవీన్, ఐలయ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దు

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ- ములుగు

రైస్ మిల్లులలో బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు పట్టణంలో ఉన్నరైస్ మిల్లులలో బాలకార్మికులను పనిలో చేర్చుకోవద్దని వారితో పని చేయించడంనేరం అని, బాల కార్మికుల చట్టాలగురించి రైస్ మిల్లు యాజమాన్యం వారికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన జిఎం రాజేశ్వర్రెడ్డి

నవతెలంగాణ -కోల్బెల్ట్

భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావును భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా జీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేని కలిసి సత్కరించారు. అనంతరం ఏరియాలో సింగరేణికి అవసరమైన భూసేకరణలో సహకరించాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం ప్రతిస్పందనగా ఎమ్మెల్యే భూపాలపల్లి ఏరియాలో సింగరేణి అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలపడం జరిగింది. జిఎం వెంట డీజీఎం(సివిల్) రవికుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ ఉన్నారు.

జీఎంకు శుభాకాంక్షలు : ఏఐటీయూసీ

నవతెలంగాణ -కోల్బెల్ట్

భూపాలపల్లి ఏరియా సింగరేణి జిఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్రెడ్డిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు భూపాలపల్లి ఏరియాలో ఉన్న కార్మిక సమస్యలపై జిఎంతో చర్చించారు. వారి వెంట ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజపల్లి సుధాకర్ రెడ్డి, మధు గాని విజేందర్, గంగసారపు శ్రీనివాస్, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, రవికుమార్, తాళ్ల పోషం, రాజారాం, దోర్నాల తిరుపతి, కరిముల్లా, ఎల్ శంకర్, తదితరులు ఉన్నారు.





మాజీ సర్పంచులు మోసపోవద్దు : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు

బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి మాజీ సర్పంచులు మోసపోవద్దు అని కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి అన్నారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్తో హాజరై భిక్షపతి మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలనలో సర్పంచులకు జీతాలు కూడా ఇవ్వలేదని, అనేకమంది సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. నేడు మాజీ సర్పంచుల గురిం చి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందన్నారు. కావాలని రెచ్చగొట్టి వారిని నేడు రోడ్డుపాలు చేయడం సరికాదన్నారు. వారికి బిల్లులు, జీతాలు ప్రభు త్వం చెల్లిస్తుందని అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కావాలనే ప్రభుత్వం మీద బురద జల్లుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి ముసినేపల్లి కుమార్గౌడ్, ఎండీ పాషా, మండల అధ్యక్షు డు ఎండీ చాంద్ పాష, మత్యశాఖ జిల్లా అధ్యక్షుడు కంబాల రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శ్యామ్, ఇంచర్ల పిఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ నాలుగు డీఏలు విడుదల చేయాలి

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ఉపాద్యాయలకు బకాయిపడ్డ నాలుగు డీఏలు వెంటనే విడుదల చేయాలని ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియూఎస్) ఆధ్వర్యంలో జిల్లా అదనపు జిల్లా (రెవెన్యూ) కలెక్టర్ మహేందర్జీకి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సల్లగొండ పద్మాకర్ రెడ్డి, ఆకుల శేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు డిఏలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఈ - కుబేరులో పెండింగ్ బిల్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఆర్సి కమిటీ రిపోర్ట్ ద్వారా ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినప్పటికీ ఆర్థికపరమైన ఎలాంటి ప్రయోజనం ఉద్యోగ ఉపాధ్యాయులకు కలగలేదని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే దశలవారీగా ఉద్యమ కార్యచరణ రూపొందుతామని అన్నారు. ఈనెల 23 వ తేదీన హైదరాబాద్లో ఇంద్రపార్క్ వద్ద ధర్మగ్రహ దీక్ష చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు వాంకుడొతు జ్యోతి, గోనె రవిందర్, ఎడ్ల సంపత్, కోండపాక సదానందం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

'పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పెండింగ్ బకాయిలు, నాలుగు డీఏలను చెల్లించి పీఆర్సీ అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ములుకల్ల తిరుపతి అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం భూపాలపల్లి జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుపతి, వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ఒక్కరోజు ధర్మాగ్రహ దీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిపాలన అధికారి ఎండి కాజాకు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు ములకల్ల తిరుపతి మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, సీపీఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని కోరారు. లేదంటే నవంబర్ 23న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు మారబోయిన మహేందర్, జిల్లా బాధ్యులు నల్లెల కర్నాకర్, తిరునహరి శాంత ,నల్ల శ్రీధర్ రెడ్డి ,కొడకండ్ల శ్రీకాంత్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కానుగుల రఘుపతి, చింతి రెడ్డి రమణారెడ్డి, సముద్రాల గిరిధర్, తదితరులు పాల్గొన్నారు

ప్రజా పాలన అంటే పేదల గుడిసెలు కూల్చడమేనా : ఏఐకేఎంకేఎస్

నవతెలంగాణ - ములుగు

ప్రజా పాలన అంటే పేదల గుడిసెలు కూల్చడమేనా ప్రజల ప్రభుత్వమని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల గుడిసెలను కూల్చడం సరికాదని ఏఐకేఎం కేఎస్ కార్యవర్గ సభ్యుడు ప్రసాదన్న ఆరోపించారు. ములుగు జిల్లా కేంద్రంలో వీవర్స్ కాలనీలోని రైతు కూలీ సంఘం కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని అంబేద్కర్ నగర్ గుడిశవాసుల గుడిసెలను గత నెల 26న తొలగించారన్నారు. 260 మంది పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని సర్వేనెంబర్ 17 లో ఎస్సీ ఎస్టీ బీసీలు గుడిసెలు వేసుకొని ఎనిమిది సంవత్సరాలుగా నివాసముంటున్నారని అన్నారు. వారికి పక్కా ఇండ్లు మంజూరు చేయాలని పలుమార్లు కోరామన్నారు. కానీ, పాఠశాల సముదాయం కోసం స్థలం అవసరం ఉన్నదని గుడిసె వాసులను సంప్రదించకుండా పోలీసు బలగాలతో ములుగు రెవెన్యూ శాఖ అధికారులు దోజర్లతో గుడిసెలను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా అదే చోట కాకుండా సమీప పరిధిలోనే ఎర్రి గట్టమ్మ వద్ద ప్రభుత్వ రెవెన్యూ భూములు ఉన్నాయని, ఇండ్ల స్థలాల కింద కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ములుగు జిల్లా రైతు కూలి సంఘం కార్యవర్గ సభ్యులు బానోతు నరసింహులు, పల్నాటి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

' 8వ షెడ్యూల్లో గోరుబోలి భాష చేర్చాలి'

నవతెలంగాణ - ములుగు

బంజారాలు మాట్లాడే గోరుబోలిని భాషని 8వ షెడ్యూల్లో చేర్చాలనీ సేవాలాల్ సేన ప్రధాన రాష్ట్ర కార్యదర్శి భూక్యా జంపన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన ములుగు జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి విభాగ అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్తో కలిసి జంపన్న మాట్లాడారు. అనంతరం గోవిందరావుపేట, వెంకటాపూర్ మండల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ కి, ములుగు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి అజ్మీర రతన్ సింగ్కి, ఉపాధ్యక్షులు రాజేష్ కి, జాటోత్ వినయ్కు నూతన కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.



పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆల్ ఫ్రెండ్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనాల రాజమౌళి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనాల రాజమౌళి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనాల రాజమౌళి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బోనాల రాజమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఐదు డీఏలను ప్రకటించి అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ కార్డులపై గరిష్ట వయోపరిమితి లేని నగదు రహిత వైద్యం అన్ని కార్పొరేట్ హాస్పిటల్ లో అందించాలని కోరారు. పెన్షనర్లకు తెలంగాణ ఆవిర్భావం పారితోషికం ఇవ్వాలన్నారు. మెడికల్ అలవెన్స్ రూ.600 నుండి రూ.3 వేలకు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనాల రాజమౌళి, ప్రధాన కార్యదర్శి కరా?కర్ రావు, దాస్యం వరుణ , పుప్పాల రామారావు, నరహరి, భద్రయ్య, సాంబశివ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలోనే రైతుకు మద్దతు ధర



నవతెలంగాణ-పర్వతగిరి

రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎంతో దోహదపడతాయని నవజీవన్ సొసైటీ అధ్యక్షులు, గోరుగుట్ట తండా మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్ అన్నారు. మండలంలోని జమాల్ పురం, గోరుగుట్ట తండాలలో మంగళవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, రేణుక - సాయిలు, సెంటర్ నిర్వాహకులు దాడిలింగయ్య,బానోత్ మోహన్,నరసింహ నాయక్, సుమన్, దేవేందర్,అరవింద్ ఆయా గ్రామాల రైతులు,నాయకులు పాల్గొన్నారు.
పెండింగ్ లోఉన్న బిల్లులను విడుదల పిఆర్టియు ద్వారనే సాధ్యం: పిఆర్టియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల పి ఆర్ టి యు ద్వారానే సాధ్యమని రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు.

గీసుకొండ మండలంలోని ధర్మారం,గొర్రెకుంట,కొమ్మల వంచనగిరి, మొగిలిచర్ల,ఎలుకుర్తి గీసుకొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలలో, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పి ఆర్ టి యు అభ్యర్థి సింగిల్ శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం చేశారు.మాట్లాడుతూ.. పి ఆర్ టి యు గెలుపుతో ఏకత సర్వీస్ రూల్ , కేజీబీవీ టీచర్స్ కి మినిమం టైం స్కేల్ సాధించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట్రావు, మనోహర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ , రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో నాగుల చవితి వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండలంలో నాగుల చవితి వేడుకలను మంగళవారం భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక మాస ప్రారంభంలో జరుపుకునే పండుగ నాగుల చవితిని హసన్ పర్తి మండల వ్యాప్తంగా మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలను ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి రోజున శివ భావంతో నాగేంద్రుని పూజిస్తే సంతానం కలుగుతుందని సర్వ రోగాలు పోయి సుఖసంతోషాలతో జీవిస్తారని భక్తులు నమ్ముతారు. హసన్ పర్తి మండల కేంద్రంలోని బొత్తలకుంట నాగమయ్య ఆలయంలో కార్తీక శుద్ధ చతుర్ధి నాగుల చవితి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పుట్టలో పాలు పోయడానికి తరలి వచ్చారు. ఉదయం నుండి మహిళలు వరుస క్రమంలో పుట్టకు పూజలు చేసి పాలు పోసితమని చల్లగా చూడాలని వేడుకున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు, వారి బందువులు తమ పంట పోలాల్లో కి వెళ్ళి పుట్టల వద్ద నాగేంద్రుడికి పూ లజలు చేసి తమ కుటుంబాలను కాపాడాలని కోరుకున్నారు. పుట్టల దగ్గర దీపావళి తరహాలో బణాసంచా కాల్చి సందడి చేశారు.ఈ సందర్భం గా మహిళలు తమ బందువులతో తమ పొలాల్లో సందడి చేస్తూ బోజనాలు ఆరగించారు.

నాగమణి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటా



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కొంపెల్లి నాగమణి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణదీర్‌రెడ్డి మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని అన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్దే వెంకటేశ్వర్లు, మండల నాయకులు వడ్డేపల్లి వేణు, మండల యూత్ నాయకులు కొమ్ముల శ్రవణ్, నీరు కుళ్ళు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిశెట్టి శ్రవణ్, కొంపెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

నవతెలంగాణ-నెక్కొండ



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఎన్యుమరేటర్లకు సూచించారు. నెక్కొండ రైతు వేదికలో సమగ్ర కుటుంబ సర్వేకు గాను ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.సర్వేలో తప్పొప్పులు దొర్లకుండా క్షుణ్ణంగా పరిశీలించి పారాలను నింపి సకాలంలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ రాజ్, ఎంఈఓ రత్నమాల, ఏపిఎం శ్రీనివాస్, ఎపిఓ జాకబ్, ఏఈ రాజ్ కుమార్, ఏఎస్వో తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నాగుల చవితి ఉత్సవాలు

నవతెలంగాణ-సంగెం



కాట్రపల్లి గ్రామంలో కళ్యాణసీతారామచంద్రస్వామి దేవాలయంలో నాగుల చవితి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. పొద్దున్నే మహిళలు పుట్ట వద్దకు వచ్చి నాగేంద్రుడికి పాలు పోసి తమ పిల్లా పాపలు, పాడిపంటలు చల్లగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయఅర్చకులు కొడకండ్ల శ్రీనివాసాచార్యులు ఆధ్వ ర్యంలో గ్రామ ప్రజలు, సత్సంగ్ సభ్యులు, మహిళలు, పిల్లలు అందరూ వచ్చి స్వా మివారిని దర్శించుకున్నారు. ఆలయంలో మిల్కూరి సమ్మిరెడ్డి శ్రీలత కుమారుడు చాణక్య రెడ్డి సుబ్రహ్మణ్య దీక్షలో స్వామికి పంచామతాలతో అభిషేకం చేశారు. మహిళలు స్వామివారిని దర్శించుకున్నట్టు ఆలయ అర్చకులు కొడకండ్ల శ్రీనివాసా చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగుల రాజేందర్ రెడ్డి, గాయపు చంద్రా రెడ్డి, కేశబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో...

నెక్కొండ : నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం నాగుల చవితి వేడుకలు ఘనంగా సాగాయి. ఆలయంలో కొలువైన శ్రీ నాగేంద్ర సహిత శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి పంచామత అభిషేకాలు నిర్వహించారు.అర్చకులు బివీయన్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు సాగాయి. నాగేంద్ర సుబ్రహ్మణ్యస్వామి అభిషేక అర్చనలలో పాల్గొన్న అనంతరం మహిళలు ఆలయ ప్రాంగణంలో పాము పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, అభయాంజనేయ స్వామి దేవాలయం, తోపనపల్లిలో నాగేంద్రస్వామి ఆలయంతోపాటు ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో నాగుల చవితి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు.

ఎన్‌ఐటి వరంగల్ టెక్నో జియాన్ వార్షిక టెక్నికల్ ఫెస్టివల్

ఈవెంట్ టీజర్ విడుదల చేసిన ఎన్‌ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుది



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎన్ఐటి వరంగల్ టెక్నోజియాన్ వార్షిక టెక్నికల్ ఫెస్టివల్ 2024 నవంబర్ 8 నుండి 10 వరకు నిర్వహించబడుతుంది. 2006లో స్థాపించబడిన టెక్నోజియాన్ సాంకేతిక పురోగతిని పెంపొందించడంలో మరియు యువకులకు వేదికను అందించడంలో ఎన్ఐటి వరంగల్ ముందంజలో ఉంది. ఈ ఈవెంట్ టీజర్‌ను మంగళవారం సాయంత్రం ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి విడుదల చేశారు. ఈ సంవత్సరం డిపార్ట్‌మెంట్ సొసైటీలు మరియు క్లబ్‌ల ద్వారా 50కి పైగా ఈవెంట్‌లు నిర్వహించబడతాయి అని కీనోట్ సెషన్‌లు మరియు స్పాట్‌లైట్ ఈవెంట్‌లు ఉంటాయి అని తెలిపారు టెక్నోజియాన్ కి హాజరు కావడానికి రిజిస్ట్రేషన్లు క్రింద తెలిపిన వెబ్సైట్ %ష్త్రజూం://వఎష్త్రఅశీఓఱశీఅ.అఱష.ఖఎ.ఱఅ%/ ద్వారా ఆసక్తి ఉన్న వారు చేసుకోవచ్చు అన్నారు.

జర్నలిస్టులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

నవతెలంగాణ కాశిబుగ్గ

ప్రతి ఒక్క జర్నలిస్టు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని వరంగల్ తూర్పు జర్నలిస్టు పరపతి సంఘం అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్ అన్నారు. మంగళవారం వరంగల్ జర్నలిస్ట్ పరపతి సంఘం భవనంలో సంఘం ప్రధాన కార్యదర్శి బండి రవి అధ్యక్షతన జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహతహలాడే జర్నలిస్టులు తమ ఆరోగ్యాలను కూడా పణంగా పెడుతున్నారని అన్నారు. సమయానికి ఆహారం తీసుకోకుండా, నిద్ర లేకుండా గడుపుతున్నారని తెలిపారు. ఎప్పుడు ఎక్కడ ఏ సంఘటన జరిగినా వెంటనే అక్కడ జర్నలిస్టులు ప్రత్యక్షమై ఆ వార్తను ప్రపంచానికి అందిస్తున్నారని చెప్పారు. చదువు సారేడు బల్పాలు దోసెడు అన్న చందంగా సంపాదన తక్కువ సమస్యలు ఎక్కువ అన్నట్లు జర్నలిస్టుల జీవనయానం కొనసాగుతుందన్నారు. వత్తిపరమైన, కుటుంబ, సామాజిక ,ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ అనారోగ్యాల బారిన పడుతున్నారని చెప్పారు. కొంతమంది బయటకు చెప్పుకుంటున్నారు. కొందరు చెప్పుకోలేకపోతున్నారన్నారు. ఈమధ్యకాలంలో అనేక ఘటనలను చూసామని, జర్నలిస్టులు మానసిక ఒత్తిడి కి లోనై అనారోగ్యాల బారిన పడుతు, కొందరు ఈమధ్యకాలంలో మత్యు వాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో వరంగల్ తూర్పు జర్నలిస్ట్ సంఘం



ముందుకు వచ్చి సభ్యులందరికీ మనోధైర్యాన్ని కల్పించడంతోపాటు జర్నలిస్టు కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఒక్కో సభ్యునికి 750 రూపాయలతో 15 లక్షల రూపాయల విలువైన పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా వరంగల్ తూర్పు జర్నలిస్ట్ సంఘం ముందుకు సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పెరుమాండ్ల మధు, జన్ను స్వామి, వడిచెర్ల శ్రీనివాస్, దుర్గాప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు గాడిపెల్లి మధు, సంగోజు రవి, కంది భరత్, మోహన్, ఇంద్రారెడ్డి, పూర్ణచందర్, శంకర్, నరేష్ పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందం ప్రదర్శన



నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుకుర్తి గ్రామంలో సామాజిక అంశాలపై మంగళవారం సాయంత్రం పోలీస్ కళాబందం చే ప్రదర్శన నిర్వహించారు. చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, ఈవ్ టీజింగ్ ,సీసీటీవీ కెమెరాలు, షీ టీమ్స్ మరియు గుట్కా, గంజాయి, డ్రగ్స్ వల్ల యువకుల జీవితాలు నాశనం అవుతున్న తీరు తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా మరియు సైబర్ క్రైమ్ నాటిక ద్వారా ప్రదర్శన సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్ మరియు సిబ్బంది కళాబందం ఇంచార్జ్ శ్రీమతి నాగమణి ,సభ్యులు విలయం, వెంకటేశ్వర్లు, రత్నం, శ్రీనివాస్, నారాయణ ,చిరంజీవి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-ధర్మసాగర్

మతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య. మండల కేంద్రంలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయుళ్ల రాజయ్య అనారోగ్యంతో మతి చెందడం తో వారి పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని సందర్శించి ఓదార్చారు. తదఅనంతరం వారికి ఆయనతో ఉన్న సంబంధాన్ని వారితో సంభాషించి,తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితోపాటు మాజీ సర్పంచి సోమిరెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు లాల్ మొహమ్మద్, బొడ్డు ప్రతాప్, ఆకుల కుమార్, బొడ్డు రమణాకర్, బొడ్డు బాలు, దంతూరి బాలరాజు, బొడ్డు విప్లవ తదితరులు ఉన్నారు.

నేటి నుండి ఇంటింటి సర్వే ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు

నేటి నుండి మండల వ్యాప్తంగా ఉన్న 16 గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే నిర్వహించ బడుతుందని మండల నోడల్ అధికారి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం నుండి సర్వే చేయడానికి అధికారులు ప్రతి ఇంటికి సందర్శించి స్టిక్కరింగ్ చేస్తూ కుటుంబ సర్వే నిర్వహించేందుకు గాను మండలంలో 16 గ్రామ పంచాయతీలకు గాను 74 మంది ఎనిమరేటర్ల ను నియమించడం జరిగిందని తెలిపారు. మండలంలోని ప్రజలందరూ విధిగా సర్వేలో వచ్చిన అధికారికి పూర్తి సమాచారం అందించి తమ వివరాలను అధికారులకు వివరించాలని మండల నోడల్ అధికారి, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

నేటి నుండి ఇంటింటి సర్వే మండల వ్యాప్తంగా ప్రారంభం కానున్నందున మండల వ్యాప్తంగా 16 గ్రామాల్లో జరగనున్న కుల గణన సర్వేకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించా లని మాజీ ఎంపీపీ మార్కసుమలతరజనీకర్ అన్నారు. మండలంలోని హౌజుబుజుర్గు షేక్ ఖాసిం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం కాంగ్రెస్ ఏర్పడి పది నెలలు గడిచిన కాలంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల వద్దకు ఎలా తీసుకెళ్లాలో వివరించారు. త్వరలో రాబోయే సర్పంచ్ ఎలక్షన్స్ లో భాగంగా గ్రామానికి చేయవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండ కుమారస్వామి, షేక్ బషీర్ , సయ్యద్ మౌలా, దామెర రాజు, జన్ను కుమారస్వామి , దుప్పటి మొగిలి. బొబ్బిలి, అనిల్, ఛైరాలు, సమ్మయ్య , అన్వర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రీ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించాలి



నవతెలంగాణ-శాయంపేట

30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి బిపి, షుగర్, క్యాన్సర్ రి స్క్రీనింగ్ టెస్ట్ లను నిర్వహించాలని ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇక్బార్ అహ్మద్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం డాక్టర్ సాయికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. 2018లో ఎన్సీడీ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారని, 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి రీ స్క్రీనింగ్ టెస్ట్ లు బీపీ, షుగర్, క్యాన్సర్ టెస్టులు నిర్వహించాలనీ షెడ్యూలు విడుదల చేశారు. బీపీ, షుగర్ ఉన్నవారు టాబ్లెట్ల కోసం వచ్చినప్పుడు పరీక్షలు నిర్వహించాలని, బీపీ, షుగర్ లేని వారి ఇంటింటికి వెళ్లిపరీక్షలు నిర్వహించి ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఎన్సిడి ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో హెచ్ ఈ ఓ వెంకటేశ్వర వర్మ, పిహెచ్ఎన్ విజయ, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు



నవతెలంగాణ-పర్వతగిరి

ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తెలిపారు. మండలం లోని చింతనెక్కొండ చైతన్య గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విఘ్నే శ్వర, భవాని వివోలు కలిసి రైతులతో మంగళవారం ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు రతన్ రావు,సొసైటీ డైరెక్టర్ లు అశోక్,భిక్షపతి సి సి సుధాకర్, వివోఏ లు,డ్వాక్రా మహిళా సంఘాల అధ్యక్షత కార్యదర్శుల కమిటీ, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య ఉత్సవానికి రూ.25 వేలు విరాళం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని శాయంపేట వంచనగిరి గ్రామాలలో నిర్వహించె కాటమయ్య ఉత్సవాలకు రూ25వేలు విరాళంను కాంగ్రెస్ జిల్లా నాయకులు, సామాజిక వేత్త బాలకిషోర్‌రెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి, వీరగొని రాజ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వంచనగిరి శాయంపేట గౌడసంఘ అధ్యక్షులు పులి వెంకటేష్, చంద్రమౌళి గౌడ్, కుమార్ స్వామి ,వేణు ,సుధాకర్, రాంబాబు,శివ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆటలపోటీలు

నవతెలంగాణ-నయీంనగర్



స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే టిఎస్ ట్రాన్స్‌కో డిస్కమ్స్ కు సంబంధించి 2023-2024 సంవత్సరానికి ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్లను తెలంగాణలోని ట్రాన్స్‌కో డిస్కమ్స్ లోని అన్ని సర్కిల్ పరిధిలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్లలో టిఎస్ ట్రాన్స్‌కో, డిస్కామ్స్ లోని ఉమ్మడి సర్కిళ్ళ వారిగా హాకీ , బాల్ బ్యాడ్మింటన్ , షటిల్ , టేబుల్ టెన్నిస్, క్రికెట్ , వాలీబాల్ , ఫుట్ బాల్ , టగ్ ఆఫ్ వార్, అథెలిటిక్స్ ఆట పోటీలను నిర్వహించారు. ఈ ఆట పోటీల్లో గెలిచిన వారికి సీఎండి ఛైర్మన్ ట్రోఫీని అందజేస్తారు. ఈ 2023-24 సంవత్సరానికి జరిగిన పోటీల్లో ఉమ్మడి వరంగల్ సర్కిల్ అగ్రస్థానంలో ఉండి సియండి ట్రోఫీని గెలుచుకుంది. ఈ సందర్భంగా నేడు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, విద్యుత్ భవన్ కార్పోరేట్ కార్యాలయములో స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షులు కె.వెంకటరమణ, కన్వీనర్ ఎ.విజేందర్ రెడ్డి, ట్రెజరర్ ఎం.సంతోష్, సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, సిఎండీ ఛైర్మన్ ట్రోఫీ ట్రోఫీ ని అందజేశారు.

ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ క్రీడలకు ఎన్పీడీసీఎల్ ఎల్లపుడు పెద్ద పీట వేస్తుందని, ట్రోఫీ ని గెలుచుకున్నఉమ్మడి వరంగల్ సర్కిల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్ టి.మధుసూదన్ , సూపెరింటెండింగ్ ఇంజనీర్లు మధుసూదన్, జె.నరేష్ కుమార్, వేణుమాధవ్, స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్స్ ఎండి.యాకుబ్ పాషా, వి.సునిల్ కుమార్, ఈ ప్రేమ్ కుమార్, హన్మకొండ ఎస్ఏఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరకాల క్రీడల్లో రాణించాలి

కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ వెంకయ్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో రాణించాలని కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ డాక్టర్ వెంకటయ్య అన్నారు. మంగళవారం కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో అంతర్ కళాశాల కళాశాలల లాన్ టెన్నిస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వై వెంకయ్య మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ ఔత్సాహిక క్రీడాకారులు ప్రోత్సహిస్తుందని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు, కిట్స్ కళాశాల అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ నుంచి పలువురు క్రీడాకారులు జాతీయ, సౌత్‌జోన్, ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీల్లో రాణించారని తెలిపారు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని గుర్తు చేశారు. కిట్స్ కళాశాల స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ లాన్ టెన్నిస్ పోటీలకు అద్భుత స్పందన ఉందని తెలిపారు.

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల పురుషుల, మహిళల విభా గంలో నుంచి దాదాపు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఇందు లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి సౌత్ జోన్ పోటీలకు పంపుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు వెంకటస్వామి, అఫ్జల్, కిషన్, పవన్, ఫిజికల్ డైరెక్టర్లు ప్రభాకర్ గౌడ్, కుమార్, శ్రీధర్, పెరుమాండ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చౌటపల్లి సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం కోసం ఫిర్యాదు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని చౌటపల్లి పిఎసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, వైస్ చైర్మన్ మధుసూదన్ రావు లపై పదిమంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం కోసం డీసీవోకు ఫిర్యాదు చేశారు. సొసైటీలో పలు అక్రమాలు జరిగాయని, వాటిపై సరైన లెక్కలు చూపించకపోవడంతో డైరెక్టర్లు చైర్మన్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు డిసిఓ నీరజ తెలిపారు. ఈనెల 20న అవిశ్వాస తీర్మానంపై మీటింగ్ ఏర్పాటు చేసినట్లు, చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు అందరికీ నోటీసులు జారీ చేసినట్లు ఆమె చెప్పారు.

తెలంగాణ ఉద్యమకారుడికి కుమారుడి మృతి

శోకసంద్రంలో రవీందర్ రెడ్డి కుటుంబం

కొండూరులో అలుముకున్న విషాద ఛాయలు



నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కొండూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ కర్ర సరిత-రవీందర్‌రెడ్డి కుమారుడు కర్ర కరుణాకర్‌రెడ్డి (23)రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కర్ర సరిత-రవీందర్ రెడ్డి దంపతులకు ముగ్గురు కుమారులు కాగా ఒకరు విదేశాల్లో ఉండగా, రెండవ కుమారుడు చెన్నైలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. మృతుడు కరుణాకర్‌రెడ్డి హైదరాబాద్ కీసరలోని బిట్స్‌బిలానీలో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం రాత్రి అవసర నిమిత్తం స్నేహితునితో కలిసి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లి తిరిగి హాస్టల్‌కు వెళుతుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న పిల్లర్ కు ఢీ కొట్టడంతో కరుణాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్ కు తరలి వెళ్లారు. చెరగని చిరునవ్వుతో ఆత్మీయతతో కూడిన పలకరింపుతో అందరితో కలివిడిగా ఉండే కుమారుడు విగతజీవిగా కనిపించడంతో కుటుంబ సభ్యులు గుండెలు అ విసెల విలపిస్తున్నారు. వారి రోధనను చూసి స్థానికులు చెల్లించిపోతున్నారు. విష యం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కరుణాకర్‌రెడ్డి మృతికి గల కారణాలను తెలుసుకొని రవీందర్ రెడ్డిని అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎదిగిన కొడుకు అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని బాధపడ్డారు. ఈ మరణ వార్తతో కొండూరు గ్రామంలో విషాద ఛాయలు అలు ముకున్నాయి.

గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి, ఇండ్లు నిర్మించాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

పేదలువేసుకున్న అన్ని ప్రభుత్వ భూములలో గుడిసెలు నిర్మించుకున్న నిరుపేదలందరికీ పట్టాలిచ్చి,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మండలంలోని సర్వే నంబర్ 1058 లోని ప్రభుత్వ భూమి గత 18 సంవత్సరాల క్రితం నిలువ నీడలేని ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు గుడిసెలు వేసుకుని చిన్న చిన్న రేకుల షెడ్లతోటి జీవనం కొనసాగిస్తున్నారు.గత పది సంవత్సరాలుగా ప్రభుత్వము పట్టించకపోవడంతో నిరుపేదలు నిలువ నీడ లేక తినడానికి తిండి లేక సరియైన వైద్య సౌకర్యం లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా ప్రతి పేద వాడిని గుర్తించి వారికి కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ధర్మసాగర్ మండల సమితి పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మాలోత్ శంకర్ నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు సింగారపు కొమురయ్య, వల్లెపు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
8
జనగామ
బుధవారం నవంబర్ 06, 2024 www.navatelangana.com

మహబూబాబాద్

జాతీయ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గూడూరు

నవంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు జాతీయ సెమినార్ ను జయప్రదం చేయాలని పోస్టర్లను ఎంసీపీఐ(యూ) పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంసీపీఐ(యూ) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మైనార్టీ బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పాలిస్తున్న తీరు పూర్తిగా భారత రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే మనువాద ఫాసిస్టు పాలనకు పునాదులు వేస్తున్నాయని, తీవ్రవాదం అణిచివేత పేరుతో అర్బన్ నక్సలైట్లు అనే ముద్ర వేసి కవులు, కళాకారులు రచయితలు మేధావులు కార్యకర్తలను అరెస్టు చేసి జైల్లో సంవత్సరాల తరబడి జైల్లో పెడుతున్నారని ఆరోపించారు తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టడం వలన ఫాదర్ స్టాన్ స్వామి, ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం మౌళిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి సెమినార్‌లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బందెల వీరస్వామి, నాయకులు ఈసం రామయ్య, గుండ గాని సత్తయ్య, కటకం బుచ్చిరామయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఆర్‌బీఎస్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ శివరాం మాట్లాడుతూ ఎనీమియా ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా 8,9,10వ చదువుతున్న విద్యార్థులకు రక్తహీనత లోపాన్ని గుర్తించేందుకు 122 విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు. రక్తహీనత లోపం ఉన్న విద్యార్థులకు అవసరమైన మందులు అందించి మరికొందరిని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి రిఫర్ చేసినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి.జయశ్రీ, సునీత ఏఎన్ఎం లు సుమలత, హేమలత, ఆశా, పద్మ రజిత,నాగమణి తదితరులు ఉన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

చెకుముకి సైన్సు సంబరాల 2024 పోస్టర్ ను మండల విద్యాధికారి జై.రవికుమార్, జడ్పీఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సదాశివ లు గూడూరు మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు. చెకుముకి టాలెంట్ పరీక్షలు పాఠశాల స్థాయిలో నవంబర్ 7న మండల స్థాయిలో 21న జిల్లాస్థాయిలో, 28న పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గూడూరు మండల సైన్స్ సంబరాల నిర్వాహకులు డి.అనిల్ కుమార్, జి.శీనివాస్, సునీత, ఎం.శ్రీధర్, శరత్‌బాబు వెంకటేశ్వర్లు, యాక లక్ష్మి, సులోచన, సంధ్యారాణి, ప్రమీల పాల్గొన్నారు.

ప్రజలకు చేరువలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు

మెరుగు రవీందర్ కళాబృందం ప్రదర్శన



నవతెలంగాణ-కురవి

మండల కేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డీపీఆర్వో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం కురవి అంబేద్కర్ సెంటర్ లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి కళా ప్రదర్శన చేసి ప్రజలను అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో మేరుగు రవీందర్ గౌడ్ కళాబృందం, కొలిశెట్టి సత్యనారాయణ, దర్శనం యుగంధర్, ఆరేపల్లి నరేష్, కీర్తి, రాజ్యలక్ష్మి, రోజా, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోటీ పరీక్షలు నవంబర్ 7న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని జన విజ్ఞాన వేదిక మరిపెడ మండలం అధ్యక్షులు బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి అయినాల నవీన్ తెలియజేశారు. మంగళ వారం రామ్మోహన్ మాట్లాడుతూ మరిపెడ మండలం నుండి ప్రభుత్వ ప్రైవేటు, రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ విద్యార్థులు మొత్తంగా 3000 మంది చెకుముకి పరీక్ష రాస్తున్నారని తెలిపారు. సీల్డ్ క్వశ్చన్ పేపర్స్ ఇప్పటికే వివిధ పాఠశాలలకు అందజేశామన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా పిల్లలు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటారని, విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని, సృజనాత్మకతను వెలికి తీయడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ దోహద పడుతుందని, అందువల్ల బాధ్యులందరూ చెకుముకి పరీక్షను విజయవంతం చేయాలని కోరారు.

కులగణన పేరుతో పాఠశాల మూసివేత సరికాదు

నవతెలంగాణ- దంతాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణన సర్వేను స్వాగతిస్తున్నాం, అయినప్పటికీ కుల గణన సర్వే కారణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మధ్యాహ్నం పూట మూసివేయడం సరికాదని తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు తాళ్లూరి రవీందర్ అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సర్వే విధులను అప్పగించి మధ్యాహ్నం పాఠశాల మూసివేయడం సరికాదన్నారు. బడుగు బలహీన, పేద మరియు వెనుకబడిన వర్గాల పిల్లలు పాఠశాలలకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలల మూసివేత వలన పిల్లల తల్లిదండ్రులు, తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపే అవకాశం ఉంది. ఇప్పటికే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు గణనీయంగా తగ్గుతున్న పరిస్థితి. పాఠశాలలు బతకాలన్న పిల్లలకు నాణ్యమైన విద్య అందాలన్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఉన్నత పాఠశాలల, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులను కూడా కుల గణన సర్వే విధులకు తీసుకొని పాఠశాలలు మూతపడకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

బీఎస్పీ జనరల్ సెక్రెటరిగా బందు పరశురాములు నియామకం



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన బంధు పరశు రాములును మండల కేంద్రం లో నియోజక వర్గ అధ్యక్షులు బాషిపంగు మహేందర్ ఆధ్వర్యం లో జరిగిన నియోజక వర్గ స్థాయి ఈసీ సమావేశం లో జనరల్ సెక్రెటరీగా నియమించారు. మంగళవారం ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ తన నియామకం కు సహకరించిన జిల్లా ఇన్‌ఛార్జులు విజయ్‌కాంత్, తేజావత్ అభినాయక్, డోర్నకల్ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ పార్వతి రమేష్‌నాయక్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమం లో జిల్లా ఇన్‌ఛార్జలు విజయ్‌కాంత్, తేజవత్ అభినాయక్, నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ జిల్లా మహిళా కన్వీనర్ పార్వతి రమేష్ నాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, జిల్లా సీనియర్ నాయకులు ఐతం ఉపేందర్, నియోజక వర్గ అధ్యక్షులు భాషి పంగు మహేందర్, నియోజక వర్గ జనరల్ సెక్రటరీ బందెల కిరణ్, నియోజక వర్గ సెక్రటరీ కరుణాకర్, అలాగే లంబాడీ సంఘాల మరిపెడ ఇన్‌ఛార్జ్ దేవేందర్‌నాయక్, డోర్నకల్ మండల అధ్యక్షులు మనోజ్ గుద్దేటి, మరిపెడ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ బాసు నాయక్ , మరిపెడ మండల సెక్రటరీ గుగులోత్ నితిన్ నాయక్ , వెంకట్య తండ వార్డ్ అధ్యక్షులు వెంకటేష్ నాయక్, చిలుకోడు బూత్ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు మాజీ వైస్ ఎంపీపీ రూ.51 వేల విరాళం



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో కన్నుల పండువగా జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ, కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలకు మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా సుధీర్ రెడ్డి రూ. 51వేల విరాళం మంగళవారం ఆలయ ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బొంగోని యాదగిరి గౌడ్, దేశిని రమేష్ గౌడ్, ఐలోని సుధాకర్, కోరుకొప్పుల మహేందర్ గౌడ్, మూషిని రాజయ్య, శ్రీనివాస్, ఐలోని కిరణ్, మల్లేశం, ఉమ్మగోని రాజు, నాగరాజు, ప్రసాద్, మల్లయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ గ్యారెంటీ తోనే మిల్లర్స్‌కు ట్యాగింగ్



కలెక్టర్ భాషా బాషా షేక్

నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళ తీరును మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డితో సమీక్షించారు. ఈసందర్భంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం బియ్యంగా మార్చేందుకు మిల్లర్స్‌కు ట్యాగింగ్ కొరకు బ్యాంక్ గ్యారెంటీపై మిల్లర్స్, బ్యాంక్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమన్వయ పరచినట్లు కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేసారు. 51మంది మిల్లర్లకు బ్యాంక్ గ్యారెంటీ క్రింద ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం బియ్యంగా మార్చేందుకు అండర్ టేకింగ్ ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం బియ్యంగా మార్చి ఇచ్చేందుకు మిల్లర్స్ బ్యాంక్ గ్యారెంటీ తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంను మిల్లర్స్‌కు ట్యాగింగ్ కొరకు గ్యారెంటి సమర్పించాల్సి ఉన్నందున దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, రాష్ట్ర మిల్లర్స్ వైస్ ప్రెసిడెంట్ వెంకట నారాయణగౌడ్, రామిల్స్ ప్రెసిడెంట్ వెంకన్న, బాయిల్డ్ మిల్స్ ప్రెసిడెంట్ పజ్జూరి జైహరి, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

. మాజీ ఉపముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, రైతుల పట్ల రాక్షసుడిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల్ని తుంగలో తొక్కి, వంద రోజుల్లో ఆరు గారెంటీలని ప్రజల్ని మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురుపోసుకుంటున్నదని మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. మంగళవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించినా ధాన్యం తూకం చేపట్టకుండా, సరఫరా చేయడంలో నిర్లక్ష్యం జరుగుతుందని ఆరోపించారు. రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి, చివరి గింజ కొనుగోలు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెబుతున్నారని, ఇప్పగూడెం గ్రామంలో కొనుగోలు కేంద్రం నాలుగు ఎకరాలుంటే ఒక ఎకరం స్థలం కూడా సరిగ్గా క్లీన్ చేయకపోవడంతో, తెచ్చిన ధాన్యం ఎక్కడ పోయాలో తెలియక రైతులు నానా తిప్పలు పడుతున్నారని వాపోయారు. సీఎం రేవంత్ రెడ్డి ఎలాగైతే అబద్ధాలు చెపుతుండో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా అదే తరహాలో రైతులపై, ఇక్కడి ప్రజలపై కపటప్రేమ చూపుతున్నారని 11నెలల పదవీ కాలం గడుస్తున్నా ఏఒక్క అభివృద్ధి పని చేయలేదని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీని కలిసి తన ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవటానికి 25 సార్లు రేవంత్ రెడ్డి డిల్లీకి వెళ్లి, కప్పం కట్టడానికే వెళ్తున్నారని ఆరోపించారు. దాదాపు రూ. 85వేల కోట్లను పదకొండు నెలల్లో తెచ్చి, ఏఒక్క ప్రాజెక్టుకు వాడింది లేదని, గతంలో కేసీఆర్ హయంలో మిషన్ కాకతీయ ద్వారా ఒక లక్షా యాభై వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా, ప్రతీ ఊరుకు సాగునీరు అందాలని రూ.134కోట్లు వెచ్చించి ధర్మసాగర్, చిల్పూర్, ఇతర మండలాల ఎగువ ప్రాంతాలకు లిఫ్ట్ ద్వారా ఇవ్వాలని ఎన్నికల ముందు మంజూరి చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మారపాక రవి, సీనియర్ నాయకులు ఆకుల కుమార్, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, మాజీ ప్రజా ప్రతినిధులు సురేష్ కుమార్, మైబు పాషా, కనకం గణేష్, ప్రసాద్ బాబు, గుండె మల్లేష్, ఆకారపు అశోక్, చింత శ్రీనివాస్, బొంకూరి మహేష్, చిట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఉద్యమ కారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని పాలకుర్తిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్ తెలిపారు. మంగళవారం పాలకుర్తిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు స్థలాన్ని రాజ్‌కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పాలకుర్తి పద్మశాలి కులస్తులు ముందుకు రావడం పట్ల అభినందించారు. స్వాతంత్ర్య ఉద్యమం తో పాటు తెలంగాణ సాధన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పద్మశాలి సంఘం నాయకులు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్, గౌరవ అధ్యక్షులు పెనుగొండ వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, పాలకుర్తి మాజీ ఉప సర్పంచ్ కాటబట్టిని రమేష్, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిదురాల దేవేందర్, వల్లాల గౌరయ్య, వైట్ల శ్రీహరి, మార్గం సారంగపాణి, మార్గం సతీష్, పొన్నాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుదాం



నవతెలంగాణ-తొర్రూరు

అనేక హామీలు ఇచ్చి ప్రజల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైనందున అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో డివిజన్ నాయకులు ఊడుగుల రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రమైన తొర్రూరులో మాస్ లైన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు, దంతాలపల్లి, పెద్దవంగర, సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి సెగ్గం యాకయ్య, నెల్లికుదురు సంయుక్త మండలాల కార్యదర్శి జక్కుల యాకయ్య, మండల నాయకులు కొమ్మనబోయిన వెంకన్న, కేశవులు, గద్దల వెంకటయ్య, సంతోష్, యాకయ్య, వెంకన్న, పద్మ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కుల గణనకు విశ్వబ్రాహ్మణులు అందరూ సహకరించాలి

నవతెలంగాణ-తొర్రూరు

నవంబ ర్ 6వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగేటువంటి కులగణనలో విశ్వబ్రాహ్మణులు తప్పక పాల్గొనాలని మానుకోట జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు బ్రహ్మశ్రీ చెన్నోజు విజయకుమారాచార్యులు పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు పట్టణంలోని పాటిమీద వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నందు విశ్వబ్రాహ్మణ సంఘీయులు కులగణన సర్వే గురించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం సూచనల మేరకు మన ఇంటికి వచ్చేటువంటి సర్వే ఆఫీసర్స్ కి మన కుల నామం విశ్వబ్రాహ్మణ అని మాత్రమే చెప్పవలసిందిగా, వృత్తి పేర్లను కులం పేరుగా చెప్పకూదని, కేవలం విశ్వబ్రాహ్మణ అని మాత్రమే చెప్పవలసిందిగా సూచించారు. ఈసమావేశంలో బ్రహ్మశ్రీ కల్లూరి హరి నాగేంద్రాచార్యులు, కల్లూరి కుశాల్ ఆచార్యులు, తంగెళ్లపల్లి పూర్ణాచార్యులు, రాగి శ్రీనివాసాచార్యులు, గజ్జెల వెంకటేశ్వర ఆచార్యులు, తంగెళ్లపల్లి విష్ణు ఆచార్యులు, మామిళ్ళపల్లి నగేష్ ఆచార్యులు, రామగిరి విక్రమశర్మ ముత్తోజు వినయ కుమారశర్మ తదితరులు పాల్గొన్నారు.





కులగణనలో మాతృభాషా గోర్ బోలి అని రాయించుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో గిరిజనులు తమ మాతృభాషను గోర్ బోలి అని రాయించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ గిరిజనులను కోరారు. మంగళవారం కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం సురేంద్ర రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఈనెల 6 నుండి కుల గణన చేస్తుందని అందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న లంబాడి సోదరులు తండాలలో ప్రభుత్వ అధికారులు మన ఇంటికి వచ్చే సమయంలో లంబాడి మాతృభాష దగ్గర గోర్ బోలి అని రాయించుకోవాలని అప్పుడే మన భాష రాజ్యాంగంలోని 8 షెడ్యూల్‌లో చేరేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలి

నవతెలంగాణ-మరిపెడ

గ్రామీణ ప్రాంతంలో ఆశా కార్యకర్తలుగా పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలని డాక్టర్ గుగులోతు రవి అన్నారు. మంగళవారం మరిపెడ ఆరోగ్య కేంద్రంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రికార్డుల్లో గ్రామ వార్డు ఆరోగ్య సమాచారం, ఆశ డైరీ, అర్హులైన దంపతుల రిజిష్టర్, గర్భిణీ స్త్రీల రిజిష్టర్, బాలింత సంరక్షణ రిజిష్టర్, గృహంలో నవజాత శిశువు పసిబిడ్డ సంరక్షణ, శిశువు లు, పిల్లల వ్యాధి నిరోధక టీకాల వివరాలు, రిఫరల్ కేసుల వివరాలు, కేసుల వివరాలు, మరణాల రిజిష్టర్(బీపీ, షుగర్)కేసుల గుర్తింపు, డెంగ్యూ, మలేరియా, బోదకాలు, క్షయ వ్యాధి కేసులు, కుష్ఠు వ్యాధి కేసుల రిజిష్టర్ మొదలగు విషయాలు నమోదు చేయలని డాక్టర్ రవి వివరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ స్వామి, పల్లె దవాఖాన సిబ్బంది సిరి, సాయిశ్రీ, అఖిల, ఝాన్సీ, ఉపేంద్ర, సతీష్ హెల్త్ సూపర్‌వైజర్‌లు కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మికుమారి, మాధవి,హెల్త్ అసిస్టెంట్ ఎఎన్ఎంలు, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



అధికసాంద్రత పత్తి సాగుతో మేలు సాటి



నవతెలంగాణ - స్టేషన్ ఘన్‌పూర్

అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేస్తే దిగుబడి పెరిగి మేలుసాటిగా ఉంటుందని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్వర్యంలో రఘునాథపల్లి మండల పరిధిలోని కన్నాయపల్లిలో మంగళవారం అధిక సాంద్రత విధానంలో సాగు చేసిన పత్తి సాగులో క్షేత్ర పరిశీలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.అనిల్ కుమార్, ఇతర శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పత్తిపంటలో అధిక సాంద్రత పద్ధతి సాగుతో అధికశాతం మేర దిగుబడి పెరుగుతుందన్నారు. పత్తి సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ వేణు, అభ్యుదయ రైతులు శేరి సోమిరెడ్డి, మంతపురి యాదగిరి, సోమిరెడ్డి, మదార్, భిక్షపతి, బొట్ల శ్రీనివాస్, వెలిశాల అంజయ్య, గబ్బేట, బానాజిపేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎల్ఎం కేంద్ర బృందం పరిశీలన

సంతృప్తి వ్యక్తం చేసిన ప్రతినిధులు



నవతెలంగాణ- స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ, చాగల్లు అక్కపల్లిగూడెం గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పనులు, సామాజిక పింఛన్ల అమలుపై ఎన్ఎల్ఎం (నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం) కేంద్ర బృందం ప్రతినిధుల పరిశీలన మంగళవారంతో ముగిసింది. ఈమేరకు కేంద్ర బందం ప్రతినిధులు జెస్సీ లారెన్స్, జుబైల్ కీయూస్ ఆధ్వర్యంలో గ్రామాల్లోని ఈజీఎస్ పనులను పరిశీలించారు. తొలుత గ్రామపంచాయితీ కార్యాలయాల్లో గ్రామసభలను నిర్వహించి ఉపాధిహామీ కూలీలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో మాట్లాడారు. ఈసందర్భంగా గడిచిన ఐదు సంవత్సరాలకాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ సరిగా ఉండాలని, గ్రామ ఉన్నతికి శాశ్వతంగా మేలు కలిగే పనులను చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏపీడి చంద్రశేఖర్, డీపీఎం వనిత, ఇన్‌ఛార్జ్ డీపీఎం కవిత, ఎంపీడీవో విజయశ్రీ, ఏపీఎంలు ప్రేమయ్య, కుమారస్వామి, పంచాయితీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు మంథపురం కవిత, తాటికొండ రేణుక, బాస్కుల యాదగిరి, గుండె రవీందర్, భాస్కర్, తిరుమల, అమీనా, కవిత, బాబు, తదితరులు పాల్గొన్నారు.

కెపాసిటర్లతోనే విద్యుత్ ఆదా

అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

డీఈ రాంబాబు



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యుత్ వాడకాన్ని వృధా చేయకుండా ఆదా చేయడం కోసం రైతులందరూ విద్యుత్ పంపు సెట్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ డీఈ రాంబాబు రైతులకు సూచించారు. తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పాలకుర్తిలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు విద్యుత్ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఈ రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ పంపు సెట్ కు కెపాసిటర్ అమర్చకముందు, అమర్చిన తరువాత విద్యుత్ ఆమ్స్ లో వ్యత్యాసం ఉంటుందని తెలిపారు. కెపాసిటర్ల ఏర్పాటుతో విద్యుత్ తగ్గి పంపు సెట్‌పై, ట్రాన్స్‌ఫార్మర్లపై ఎలాంటి అదనపు లోడు పడదన్నారు. ప్రతి ఒక్క రైతు కెపాసిటర్లను అమర్చుకొని విద్యుత్ ఆదాకు సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్, పాలకుర్తి లైన్‌ఇన్స్‌పెక్టర్ అలువాల మహేందర్ రెడ్డి, లైన్‌మెన్ జాటోత్ రమేష్‌నాయక్, ఎఎల్ఎం తాళ్ల రామకృష్ణ, రైతులు జిట్టబోయిన యాకయ్య, బచ్చు వెంకన్న, వీరమనేని హనుమంతరావు, నాగిరెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు పట్టివేత

నవతెలంగాణ-కొడకండ్ల

ప్రభుత్వ నిషేధిత గుట్కాలైన అంబర్, ఆర్‌ఆర్ గుట్కాప్యాకెట్‌లను పెట్రోలింగ్‌లో భాగంగా మండలంలోని మొండ్రాయి బొడ్రాయి వద్ద కందుకూరి శ్రీనివాస్ అక్రమంగా తరలిస్తుండగా రూ.1,19700 విలువగల గుట్కాలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై చింత రాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి ప్రభుత్వ నిషేధిత గుట్కాలను పట్టుకున్న ఎస్సై రాజును కానిస్టేబుల్ రఘుపతి భిక్షపతిలను అభినందించారు.

బీసీ కులగణనసర్వే ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి కులగన సర్వే ను కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు విజయవంతం చేయాలని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి , విజయ డైరీ జిల్లా ఉపాధ్యక్షులు దామెర నాగరాజు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బీసీ కులాలపై వారి కుల వృత్తులు, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎదుర్కొంటున్న సమస్యలపై తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉందన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడుగా నారబోయిన రాజు ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బహుజన సమాజ్ పార్టీ మండలం నూతన అధ్యక్షుడుగా తాటికొండ స్థానానికి చెందిన నారబోయిన రాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ నియామక పత్రాన్ని, నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ చేతుల మీదుగా అందజేశారు.

చిన్నారి ని ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ- లింగాల ఘనపురం

మండలం నవాబ్‌పేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బీమా రాజు మనుమరాలి మొదటి జన్మదిన వేడుకలలో మంగళవారం స్థానిక నేత కాంటెస్ట్ జడ్పీటీసీ పోరెడ్డి మల్లారెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్‌లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, లింగాల గణపురం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బూడిద సదానందంగౌడ్, చొక్కారెడ్డి, సాంబయ్య , బీమా కృష్ణ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

